


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 17 నవంబర్ 2025

పేజీలు 12


## సొంత భవనాలు శిథిలావస్థలో.. ఇరుకు భవనాల్లో అద్దె హాస్టళ్లు నిర్వహణ

- జిల్లా కేంద్రంలో పదేళ్లుగా.. నిరుపయోగంగా రెండు సాంఘిక సంక్షేమ బాలుర హాస్టళ్లు
- హౌసింగ్ బోర్డు అద్దె హాస్టల్ నుండి విద్యార్థులు కాలేజీలకు ఆరు కిలోమీటర్లు నడవాల్సిందే
- శారద నగర్ హాస్టల్లో ఇరుకు గదులతో విద్యార్థుల ఇబ్బందులు
- సొంత స్థలాల్లో నూతన హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి
- కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న జిల్లా విద్యార్థి సంఘాలు



ఈ రెండు హాస్టళ్లకు ప్రతి నెల దాదాపు లక్ష రూపాయిలు అద్దె చెల్లింపు

ఆదిమూర్తి నగర్‌లో శిథిలావస్థకు చేరిన సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్

నిరుపయోగంగా పెన్నార్ భవన్ వెనుక వైపు సాంఘిక సంక్షేమ హాస్టల్ భవనం

ప్రస్తుతం హౌసింగ్ బోర్డులో అద్దెకు నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల హాస్టల్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

జిల్లా కేంద్రంలోని ఆదిమూర్తి నగర్, పెన్నార్ భవన్ వెనుకవైపు సొంత స్థలంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర హాస్టళ్లు.. నిరుపయోగంగా మారాయి. గత పది సంవత్సరాలకు పైగా రెండు హాస్టళ్ల భవనాలు మూతపడటంతో..భవనాలన్నీ.. పాడుపడి శిథిలావస్థకు చేరి.. పరిసర ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరిగి.. చెత్త, చెదారంతో నిండిపోయాయి. హాస్టల్ భవనాల్లో పాత ద్విచక్ర వాహనాలు దర్శనమిస్తున్నాయి.

04

## 327 వర్సెస్ ఏడిఈ

### కళ్యాణదుర్గం విద్యుత్ శాఖలో మాటల యుద్ధం

### ఎస్సీ ఎస్టీ కేసు నమోదు




### తీవ్ర దుమారం రేపుతున్న ఘటన

నిత్యం మద్యం మత్తులో ఉండే ఉద్యోగికి 327 మద్దతు

విధులు నిర్వహించకుండా నానా దుర్భాషలాడిన వైనం

**జిల్లాలోని కళ్యాణదుర్గం డివిజన్ విద్యుత్ శాఖ పరిధిలో విద్యుత్ శాఖకు సంబంధించిన 327 యూనియన్ మరియు విద్యుత్ శాఖ ఏ డి ఈ మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిత్యం మద్యం మత్తులో ఉన్న ఓ ఉద్యోగిని డివిజన్ పర్యవేక్షణకు వెళ్లిన సదరు విద్యుత్ శాఖకు సంబంధించిన ఏ డి ఈ పరిశీలించిన అనంతరం ఉద్యోగిని సస్పెండ్ చేశారు.**

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్

ఇది అటు ప్రభుత్వమిచ్చిన ఇటు నిబంధనల ఆధారంగానే ఆయన వ్యవహరించి సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకున్నారు. కానీ 327 యూనియన్ కు సంబంధించిన కొందరు నాయకులు మద్యం మత్తులో ఉన్న ఉద్యోగి కి మద్దతుగా వచ్చి ఏకంగా ఏడి ఈ పై దాడికి పాల్పడే వరకు వెళ్లారు. ఈ వ్యవహా రం తీవ్ర దుమారంగా మారడంతో సదరు ఏ డి ఈ 327 యూనియన్ నాయకులతో పాటు ఉద్యోగిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు వరకు వెళ్లడంతో ఈ వ్యవహారం తిరుపతి కేంద్రంగా చక్రం తిప్పేందుకు 327 కు సంబంధించిన అత్యంత కీలకమైన నేత ఇందులో భాగస్వామిగా మారి కళ్ళు మూసుకుని వెళ్లిపోవాలని, సదరు ఉద్యోగికి తిరిగి విధులలో చేర్చాలని, చేరిన వెంటనే అతను తన వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటాడని ఉచిత సలహాను అందిస్తున్నాడు.

మిగతా 3లో

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి వారికి కార్తీక మాసం ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే అర్చకులు ప్రకాష్



స్వామి ఆధ్వర్యంలో ఆదిత్యుని మూలవిరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సూర్య భగవానుని దర్శనార్థం

మిగతా 2లో

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే కాకుండా ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో కూడా ఇదే తీరు కొనసాగిస్తున్నారు.



## ప్రజల ప్రాణాలతో చెలగాటం

### నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేసారు...

**బయో వేస్ట్ తరలింపులో ఇష్టారాజ్యం....**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**పట్టించుకోని వైనంపై పలు అనుమానాలు**

**బయో మెడికల్ వేస్ట్ వేరు చేయకుండా డంపింగ్ యార్డుకు తరలిస్తున్న వైనం**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ఇందులో భాగంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ ను అత్యంత పకడ్బందీగా ఎలాంటి అజాగ్రత్తను చేయకుడా పూర్తి నిబద్ధతతో ఒక్కొక్క అంశాన్ని వేరుచేసి ఆయా బయో మెడికల్ వేస్ట్ స్వీకరించే సదరు కాంట్రాక్టర్కు అందించాలని నిబంధనలు ఉన్నాయి. కానీ ఇక్కడ మాత్రం అలాకాకుండా నగరంలోని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా ఇక్కడి అధికార యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

మిగతా 3లో

### బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బూదగవి అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్య దేవాలయంలో ఆదిత్యని ఆదివారం రోజు సూర్యోదయానికి ముందు దర్శించుకుని స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి విశేష పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ప్రతి ఆదివారం బూదగవి సూర్య దేవాలయానికి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆధితున్ని దర్శించుకుంటారు. అక్కడే కొలువైన మహా శివుని భక్తులు దర్శించుకుని రుద్రాభిషేకం నిర్వహించి, స్వామి ఆశీర్వచనం తీసుకోవడం ఇక్కడి ఆనవాయతి.

**ఆలయానికి రూ.లక్ష విలువైన బండల వితరణ :** సూర్య దేవాలయం అభివృద్ధికి దాతలు తోడ్పాటు అందించి స్వామి పట్ల తమ భక్తిని చాటుకున్నారు. పామిడి మండలం అక్కజంపల్లి గ్రామ వాస్తవ్యులు మనోహర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి రూ లక్ష విలువైన బండలను ఆలయ చైర్మన్ చిరంజీవి, కమిటీ ప్రతినిధి మహేందర్ గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

### గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని, గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్. ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గాడి చర్ల హరి సర్వోత్తమరావు మొదలగు వారి కృషితోనే ప్రస్తుతం అన్నిచోట్ల గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని గ్రంథాల అధికారి వై. ప్రతాప్ రెడ్డి తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం శాఖ గ్రంథాలయం ఉరవకొండలో గ్రంథాలయ అధికారి గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులతో కలిసి గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొని ప్రముఖులకు నివాళులర్పించారు. గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయ ఉద్యమానికి వారు చేసిన సేవలను కొనియాడారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకుని తద్వారా జ్ఞానాన్ని సంపాదించుకొని అభివృద్ధి బాటలు నడవాలని ఆయన ఆకాంక్షించారు. నవంబర్ 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు, వారోత్సవాల్లో విద్యార్థులు, పాఠకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలారి గోపాల్, పాలక్షి, శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలు

### వ్యాసరచనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

### ముఖ్య అతిథులు ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆయుఫ్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో ఆదివారం జాతీయ పత్రికా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణలో రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్రపై వక్తలు అధ్యాపకులు గోపీనాయక్, మాజీ జర్నలిస్టు తారకేశ్వర్, అధ్యాపకులు నారాయణ, బీ.ఇక్బాల్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ మాట్లాడారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులైన ఆర్తి సాయి కృప, ఎం పూజితలకు ప్రధాన బహుమతులు పురస్కారం అదేవిధంగా, ఎన్ మానస, ఐ. విరోజితలకు ప్రోత్సాహక బహుమతులను జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ అయుఫ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు హరగోపాల్ రావు, వెంకటరాముడు, శివారెడ్డి, కే రమేష్, శశిధర్, కురబ హరి, లక్ష్మీనారాయణ, రఫీ, బాబురావు, ఆనంద్ రాజు, ఖాజావలి, సుబ్బయ్య, మల్లికార్జున, గుమ్మనూరు హరి, రామచంద్ర, గుమ్మనూరు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పి కొండమెట్ల మార్గాన్ని పరిశీలించిన పురావస్తు శాఖ అధికారులు

### జాతీయ టూరిస్ట్ ప్రాంతంగా తీర్చిదిద్దే ఆలోచన

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో కొండ మార్గాన్ని ఆదివారం పురావస్తు మరియు జాతీయ గ్రామీణ అభివృద్ధిశాఖ జిల్లా స్థాయి అధికారులు పరిశీలించారు. చోళరాజుల నాటి కాలంలో ఏర్పాటు అనేక గుర్తులు కోటరాళ్లు కలిగిన కుందుర్పి కొండ గురించి ప్రజలకు తెలిసిందే. ఆదివారం గ్రామంలోని కుందుర్పమ్మ (పెద్ద కొండ) కొండమెట్లు మార్గాలను/ పురాతన ఆలయాలైన వీరభద్రస్వామి నరసింహ స్వామి దేవాలయం పరిశీలించారు. కొండపైన కొలువైన గ్రామదేవత కుందుర్పమ్మ దేవాలయంతో పాటు పలు ప్రాంతాలను పురావస్తుశాఖ అనంతపురం, కర్నూలు సహాయ సంచాలకులు నాయక్ , డ్వామా పీడీ సలీంభాషలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కుందుర్పిలో అతిపురాతనమైన దేవాలయాలతో పాటు ఎంతో విశిష్టత కలిగిన కుందుర్పమ్మ కొండ మరియు కొండపైన ఎంతో ప్రాధాన్యత కలిగినటువంటి అనేక ప్రాంతాలు ఉన్నాయని ఈ మధ్యకాలంలో కొండపైకి ఎక్కే మెట్లుపూర్తిగా శిథిలమైపోయాయన్నారు. దీనివల్ల పురాతన ప్రాంతం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఇలాంటి పురాతన ప్రాంతాలలో వెలుగులోకి తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా




జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అందులో భాగంగా కుందుర్పమ్మ కొండ అతిపురాతనమైన గుర్తులు కలిగిన ఈప్రాంతాన్ని జాతీయ అంతర్జాతీయ టూరిజంగా అభివృద్ధి చేయాడంలో భాగంగా ఈప్రాంతాలను పరిశీలించాలన్న కలెక్టర్ ఆదేశాలతో వచ్చామన్నారు. పలు ఆలయాలను కుందుర్పమ్మ కొండను పరిశీలించిన అధికారులు నివేదికను జిల్లా కలెక్టర్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కుందుర్పి మండలప్రోగ్రాం ఆఫీసర్ మురళీధర్, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ, బాలకృష్ణ, రామాంజనేయులు, సత్యనారాయణ, సురేష్ చిరంజీవి, జగదీష్, సుధాకర్, హనుమంతరాయుడు, శ్రీనివాసుడు, సోమశేఖర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్:** గుంతకల్లు శాఖా గ్రంథాలయం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలులో భాగంగా మూడవ రోజు ఆదివారం శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు కీ.శే. గాడిచర్ల హరి సర్వోత్తమరావు, కీ.శే అయ్యంకి వెంకట రమణయ్య, కీ.శే. డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, కీ.శే పాతూరి నాగభూషణం, వారి చిత్రపటములకు పూలమాలవేసి వారి గురించి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారిని సుజాత, అతిథులుగా విచ్చేసిన చిప్పగిరి జూనియర్ కాలేజ్ లెక్చరర్ పకీరప్ప, ఎన్టీఆర్ మున్సిపల్ మోడల్ స్కూల్ ఎల్ ఈ ఎఫ్ హెడ్మాస్టర్ ఖలీల్ మాట్లాడుతూ.. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య ఉద్యమకారుడు, ఆయుర్వేదం పకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రిక సంపాదకుడు, గ్రంథాలయ సర్వస్వం అనే పత్రిక నిర్వహించాడు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం కృషి చేసి పితామహుడుగా పేరుగాంచినాడు అని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమకారుడు గాడి చర్ల హరి సర్వోత్తమరావు గురించి స్మరించుకుంటూ స్వాతంత్ర సమరయోధుడిగా, పత్రిక రచయితగా, సాహితీకారుడిగా,



గ్రంథాలయ ఉద్యమ నాయకుడిగా ఆయన తెలుగుజాతికి బహు సేవలు అందించాడు అని తెలిపారు. పాతూరి నాగభూషణం గ్రంథాలయ ఉద్యమకారుడు గురించి స్మరించుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమ వ్యాప్తికి గ్రంథాలయ విద్యా శిక్షణ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి ఆయన ఐదు దశాబ్దాలుగా చేసిన సేవ ప్రాముఖ్యత సంతరించుకుంది. అలాగే గ్రంథాలయ నిర్వహణ, వయోజన విద్య, బోధన విషయాలలో అధ్యయనం చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి, హేమలత లైబ్రేరియన్ ఔట్సోర్సింగ్, వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొన్నారు.

## కనేకల్ రక్షణకు ఉమాదేవి అమ్మవారి దేవాలయం నందు చండీయాగం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ వెనుక ఉమాదేవి అమ్మవారి దేవాలయం నందు ఆదివారం చండీ హోమమును ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ నాల్వడి శాంత లింగ శివచార్య స్వాముల వారు, శ్రీ వీరభద్ర శివచార్య స్వాములవారు, శ్రీ చిన్న వీర శివచార్య స్వాముల వారు వీరి సన్నిధానంలోన గంగపూజ శివదీక్ష, నవగ్రహ పూజ, హోమకలశాలతో మహాగణపతి హోమం, రుద్రోహం, చండీ హోమం, పూర్ణహుతి మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములవారి భక్తి ధర్మ సందేశాలు ప్రజలకు తెలిపారు, మధ్యాహ్నం తీర్థప్రసాదాలు వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మెట్టు విశ్వనాథరెడ్డి, కొనకొండ్ల శ్రీరామ్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ వారు, బిజెపి పార్టీ కాపు రామచంద్ర రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, మరియు వీర శైవ లింగాయత్ వారు, భవాని దీక్షా, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ఎన్నికలు ఆదివారం స్థానిక జిల్లా సంఘ భవనంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, మద్దిలేటి పర్య వేక్షణలో నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్ సుబ్రమణ్యం, కె రమణ వ్యవహరించారు. 9 పోస్టులకు గాను 9 నామినే షన్లు వచ్చినందున వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా చెన్నప్ప, సహ అధ్యక్షులుగా వెంకటరామి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీహరి, నాగరాజు, కార్యదర్శిగా పెద్ద రెడ్డప్ప, సంయుక్త కార్యదర్శులుగా రాధమ్మ, వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా ఫకీరప్ప, కోశాధికారిగా జాఫర్ వలీలు ఎన్నికయ్యారు. వీరికి పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## కొనసాగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు ఎనలేనివి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు ఎనలేనివని, వారి కృషితోనే ప్రస్తుతం గ్రంథాలయాలు అందరికీ అందుబాటులో ఉన్నాయని గ్రంథాలయ అధికారి టి వన్నూరు స్వామి అన్నారు. మండలంలోని శాఖ గ్రంథాలయం కొనకొండ్లలో మూడోరోజు ఆదివారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి టి వన్నూరు స్వామి గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, గాడి చర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. గ్రంథాలయ ఉద్యమానికి ప్రముఖులు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా గ్రంథాలయాలను వినియోగించుకుని అభివృద్ధి పథంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలవిద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయపాఠకులు,ప్రజలు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు భక్త కనకదాస్

### - కురుబ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఎంతో మహిమాన్వితుడు భక్త కనకదాసు అని కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున అన్నారు. కనక దాసు జయంతి కురుబల ఆరాధ్య దైవం కనకదాస్ 538 జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వీరనగమ్మ కట్ట వద్ద నుండీ దిగువగేరి వరకు కనకదాస చిత్రపటాన్ని ట్రాక్టర్లో ఊరేగించారు. కన్యమనులు హారతులు చేత పట్టుకుని ఊరేగింపు ముందు ప్రతేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘము ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున, ఆలూరు చిక్కన్న, తిప్పేస్వామి, ఆదినారాయణ, తిమ్మారాజ్, గోవర్ధన్ చిక్కన్న, నరసింహాలు, ఆంజనేయులు, మంజు, లింగ మూర్తి అఖిల్, నితీష్ మహేష్, ప్రకాష్, నందిష్ తో కురుబ కులస్థులు పాల్గొన్నారు.





# ప్రజల ప్రాణాలతో చెలగాటం..

▸▸ మొదటి పేజీ తరువాయి

గత కొన్ని రోజుల నుంచి చోటు చేసుకుంటున్నా వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో వారి వ్యవహారంలో మాత్రం ఏమాత్రం మార్పు కనిపించడం లేదు.

**వేరు చేయకుండా డంపింగ్ యార్డ్ కు తరలింపు..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రి పరిధిలో ఆయా విభాగాలలో రోగులకు వాడిన లేఖ వాటి సమయం పూర్తయిన వాటికి సంబంధించి సమగ్ర నివేదిక ఏర్పాటు చేసుకోవాలి. అనంతరం వాటిని పూర్తిగా ఒక్కొక్క విభాగాన్ని బయో మెడికల్ వేస్ట్ ను తీసుకుని వాటిని ఒకచోట అత్యంత పకడ్బందీగా రాజు సీసా వేరుగా అందులో ఉన్న మిగిలిపోయిన వ్యర్థాన్ని మరో పక్క వేయడం, అదేవిధంగా దాని పై భాగమున ఉండే లబ్బర్ ను వేరు చేసి అత్యంత పకడ్బందీగా వేరు చేయాలి. అదేవిధంగా రోగులకు వినియోగించిన వివిధ సిరంజిలను వాటితో పాటుగా సూదులను వేరువేరుగా చేసి వాటిని ఎలాంటి ప్రమాదకరమైన చోటుకు పంపకుండా అత్యంత జాగ్రత్తలను పాటించాలి. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయా నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసారు. ఏకంగా అన్ని ఒకే డంప్ చేసి వాటి ద్వారా నగరపాలక పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారు.

**నిబంధనలు గాలికి వదిలేసారు.**

అత్యంత ప్రమాదకరమైన ఇలాంటి వ్యవహారాలలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ నిబంధనలను జాతీయ హెచ్చరిక బోర్డు అందించిన నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. ఆసుపత్రికి ఆనుకొని వివిధ అపార్ట్మెంట్లు ఉన్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ బయో మెడికల్ వేస్ట్ ను నిబంధనల ప్రకారం ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించకుండా వాటిని బయోమెడికల్ వేస్ట్ తీసుకొని వెళ్లే సదరు కాంట్రాక్టర్ కు అందించాల్సి ఉంది. కానీ ఈ నిబంధనాలను ఏమాత్రం పట్టించుకోకుండా చుట్టుపక్కల ఉన్న వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. దీనికి సంబంధించి సంబంధిత అధికారులు కూడా మామూళ్ల మత్తులో ఉండడంతో వారు కూడా ఈ వ్యవహారం పై నోరు మెదపకుండా ఉన్నారు. ఈ అంశానికి సంబంధించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇష్టానుసారంగా పడేసిన వైనంపై కథనాన్ని ప్రచురించిన ఇక్కడి అధికారులలో మాత్రం ఏ మాత్రం చలనం రావడం లేదు. పేద ప్రజల ప్రాణాలు అంటే వారికి ఏమాత్రం లెక్క లేకుండా పోయిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అనంతపురం నగరంలో కీలక ప్రాంతాల్లో సభలు నిషేధం

**కె.ఎస్.ఆర్. స్కూల్,జూనియర్ కళాశాల, మున్సిపల్ ఆఫీస్ ముందు రోడ్డుపై మీటింగ్‌లు పూర్తిగా బ్యాన్: డీఎస్పీ శ్రీనివాసులు.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో సభలు, సమావేశాలు, విరాళ సేకరణ కార్యక్రమాలు, నిరసనలు తదితర కార్యక్రమాలను నిర్వహించడం పూర్తిగా నిషేధిస్తున్నట్టు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు ప్రకటించారు. నగరపాలక సంస్థ ముందర. కె.ఎస్.ఆర్. స్కూలు, జూనియర్ కళాశాల సముదాయం వద్ద నిత్యం భారీగా వాహన రద్దీ, పాదచారుల కదలిక ఉండటం వల్ల చిన్నపాటి సమూహం కూడినా భారీ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అక్కడి నివాసితులు తీవ్రమైన అసౌకర్యం ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలు, విద్యార్థుల నుండి పలుమార్లు వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ ప్రాంతాలను 'సభల నిషిద్ధ ప్రదేశాలు'గా గుర్తించామని డీఎస్పీ తెలిపారు. రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల నాయకులు పోలీసు శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "సార్వజనిక ప్రయోజనం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. ట్రాఫిక్ సాఫీగా సాగడానికి, విద్యార్థుల భద్రత కోసం ప్రతి ఒక్కరూ నియమాలు పాటించాలని కోరుతున్నాం," అని డీఎస్పీ స్పష్టం చేశారు.

# ఈతకు వెళ్లి డాక్టర్ గల్లంతు

**బెలుగుప్ప వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కార్తీక్ రెడ్డి**

**పంపనూరు వద్ద ఉన్న కాలువలో స్నానం చేసేందుకు వెళ్లి గల్లంతు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని పంపనూరు కాలువ వద్ద స్నానం చేసేందుకు దిగి బెలుగుప్ప వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ రెడ్డి గల్లంతైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. తన కుటుంబ సభ్యులతో కలిసి పంపనూరులోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక కాలువలో స్నానం చేసేందుకు వెళ్లగా తీవ్ర ఉధృతమైన నీటి ప్రవాహం ఉండడంతో నీటి ప్రవాహానికి గల్లంతయినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్లతో గల్లంతైన వైద్యుడు గుర్తింపుకు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు గల్లంతైన వైద్యుడి వెతికెందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు.. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే ప్రత్యేక సేవా కార్యక్రమాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆదివారం చిల్డ్రన్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని డోనిముక్కల రోడ్ వద్ద ఉన్న సంచార జాతి నివాస ప్రాంతంలో సుమారు 100మంది నిరుపేద పిల్లల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని మన లయన్స్ క్లబ్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆటల పోటీలు మరియు పిల్లల మానసిక ఉల్లాసం, వారి ఆనందం కోసం దాదాపు రెండు గంటలకు పైగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించాము. చిన్నారుల్లో కనిపించిన ఉత్సాహం, నవ్వులు, ఆనంద కిలకిలలు మన సేవకు నిజమైన అర్థాన్ని చూపించాయి. పోటీల అనంతరం పిల్లలతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా అన్నప్రసాదం అందించి, వారి మధ్య ప్రేమాభిమానాలు పంచుకున్నాము. మన లయన్స్ క్లబ్ సేవా తత్వం మారుమూల ప్రాంతాల్లో కూడా ఎలా స్పష్టంగా ప్రతిఫలిస్తుందో ఈ కార్యక్రమం చూపించింది. మన క్లబ్‌కు చెందిన లయన్ మిత్రుల సహకారం, సమయం, సేవాభావం, చురుకుదనం కలగలిపి అద్భుతంగా తోడ్పడ్డారు. అన్నప్రసాదం కొరకు ఆర్థిక సహాయం చేసిన ఎల్ ఎన్ కందూరి మల్లికార్జునకి, చిన్న పిల్లలు ప్రైజ్ లు ఇచ్చి ఆర్థిక సహాయం చేసిన ఎల్ ఎన్ బచ్చు కేదారనాథ్ కి, ఇతర ఖర్చులకు ఆర్థిక సాయం అందచేసిన ఏంజీఎఫ్ ఎల్ఎన్ రంగస్వామికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# మీడియా మిత్రులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తారు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మీడియా మిత్రులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తారని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జిల్లా జెర్నలిస్టుల సంఘ ఉపాధ్యక్షులు లింగప్రసాద్ తెలిపారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా స్థానిక చల్లా కాంప్లెక్స్ లో ఏర్పాటు అయిన సమావేశంలో పత్రికా రంగంలో చీకట్లో ఉన్న సమస్యలను వెలుగు లోనికి తెచ్చే ది పత్రిక లే విధి నిర్వహణలో అసువులు బాసిన, (కరోనా లాంటి విపత్కర పరిస్థితులు) ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా చల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి బలమైన అడుగులు అని పత్రిక లను కాపాడడానికి కృషి చేసిన దాడి చర్ల హరి సర్వో త్తమ రావు,కల్లూరు సుబ్బారావు ఇలాంటి వారిని స్మరిస్తూ, నేటి తరంలో రామోజీరావు, పొత్తూరి, వెంకటేశ్వర్లు వారి కృషి గొప్పదని నేటి తరం విలేకరులు, జెర్నలిస్టులు కృషి చేయాలనీ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ఉపాధ్యక్షులు లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, జిల్లా వినియోగదారుల సంఘ గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, కరణం మల్లికార్జున, స్ఫూర్తి ఫౌండేషన్ నరసింహులు, జాతీయ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కిరణ్ చౌదరి, రోజ్లరాజేష్, బీఎస్ ఎన్ ఎల్ నారాయణ, ఓబుళరాజు, వెటర్నరీ మల్లి, సీనియర్ విలేకరి, కరణం తిప్పేస్వామి, జోసెఫ్ కిశోర్, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# 327 వర్సెస్ ఏడిఈ

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ నిబంధనలు విద్యుత్ శాఖకు సంబంధించిన నిబంధనలను పక్కనపెట్టి ఆయన చెప్పినట్లుగా వినకపోతే ఈ వ్యవహారాన్ని తీవ్రతరం చేస్తామని అతనిని బెదిరింపులకు దిగుతున్నారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినప్పటికీ ఇలా బెదిరింపు ధోరణికి పాల్పడడం ఏమిటని పలు సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఉన్నతాధికారులైన ఎస్సీ ఎస్టీలకు నిబంధనలను పాటించే అర్హత ఉండదా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## జనార్దన్ రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** తనతోపాటు యూనివర్సిటీలో విద్యభ్యాసాన్ని చేసిన చిరకాల మిత్రుడు జనార్దన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య మండల కేంద్రంలోని జనార్ధన్ రెడ్డి నివాసంలో ఆయనకు మాజీ ఎంపీ తలారి రంగయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ నాతోపాటు చదువుకున్న నా మిత్రుడు జనార్దన్ రెడ్డి అనారోగ్యంతో మరణించారని, ఆయన కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నేను అండగా ఉంటానన్నారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ తలారి రంగయ్య పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిత్రుని మరణంతో మాజీ ఎంపీ తలారి రంగయ్య భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్టనారాయణ, జడ్పిటిసి మంజునాథ్, వైస్ ఎంపీపీ కిష్టప్ప, మండల కన్వీనర్లు గోళ్ళ సూరి, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్స్ దొడగట్ట తిప్పే స్వామి, నాయకులు హరినాథ్ రెడ్డి మిద్దె సుధాకర్ ట్రైలర్ వన్నూర్ స్వామి, భాస్కర్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బెలుగుప్ప మండలంలో ఆధార్ రిజిస్ట్రేషన్ క్యాంపులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం నందు ఆధార్ రిజిస్ట్రేషన్ క్యాంపులు 17వ తేదీ నుంచి 25 తేదీవరకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించబడును. ముఖ్యంగా 0 వయసు నుంచి ఆరు సంవత్సరాలు వయసు గల పిల్లలకు ఆధార్ రిజిస్ట్రేషన్ క్యాంపులు నిర్వహించడం అయినది. 17వ తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్ అంకంపల్లి, ఎర్రగుడి, 18వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామసాగరం, శిర్పి 19 మరియు 20వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్ప, దుద్దే కుంట, శిర్పి 21 మరియు 22వ తేదీ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల బెలుగుప్ప, గంగవరం, 24వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాలువ పల్లి, శ్రీరంగాపురం, 25వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్. గుండ్లపల్లి, హనిమిరెడ్డిపల్లి 26వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తగ్గుపర్తి నరసాపురం పాఠశాలలో విద్యార్థులు ఆధార్ అప్డేట్ కార్యక్రమాలు నిర్వహిస్తారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పడిపూజ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొనండి

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక వద్ద సోమవారం అయ్యప్ప మాల ధరించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మ తేజ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజ మహొత్సవ కార్యక్రమం నిర్వహించబడును. కావున నియోజకవర్గంలో అయ్యప్ప మాల ధరించిన భక్తాదులు పడిపూజ మహొత్సవంలో పాల్గొని తీర్థ అన్న ప్రసాదాలు తీసుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు.

## బాబా ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ

### - రూ. 5 లక్షలు సొంత నిధులు కేటాయింపు



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని సంజీవ నగర్ 5వ రోడ్డు నందు ఉన్న శ్రీ శివ సాయి బాబా ఆలయ అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అశ్విత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులకు అహ్లాదకరమైన వాతావరణం లో పచ్చదనం, పిల్లల ఆట వస్తువులు ఏర్పాటు కు ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సొంత నిధులు రూ. 5లక్షలు వెచ్చించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం పిల్లల కోసం పార్కు నందు ఉపయోగించే ఆట వస్తువులను అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ స్కేటర్స్ 2025 టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్ సాధించిన బి దేవానంద్ నరసింహ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : 8 నుంచి 10 సంవత్సరాల వయస్సు గల కేటగిరీకి చెందిన విద్యార్థి బి దేవానంద్ నరసింహ ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ స్కేటర్స్ 2025 – ఆల్ ఇండియా ఓపెన్ స్కేటింగ్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి 1వ స్థానం (గోల్డ్ మెడల్) సాధించాడు. అదేవిధంగా ఆయన బెస్ట్ స్టేటస్ ఆఫ్ ది ఇయర్ – స్కేటింగ్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ 2025 బిరుదును కూడా అందుకున్నాడు. ఈ పోటీ హైదరాబాద్ నెక్లెస్ రోడ్, పిట్ స్టాప్–గో– కార్టింగ్ ట్రాక్ వద్ద జరిగింది. ఈ పోటీలను యూత్ రోలర్ స్కేటింగ్ ఫౌండేషన్ నిర్వహించింది. వివిధ ప్రదేశాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన బాల స్కేటర్లు భారీగా పాల్గొన్నారు. పోటీలలో దేవానంద్ చూపిన క్రమశిక్షణ, కృషి, ప్రతిభను కోచ్‌లు మరియు నిర్వాహకులు అభినందించారు.

## ఘనంగా హేమవతిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు ఆదివారం 2006–07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం హేమావతి ఉన్నత పాఠశాల ఆవరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులు ప్రధానోపాధ్యా యుడు రామచంద్రరావు, లింగప్ప, చలపతి, చిక్కన్న, శేషశయనా, నాగరత్నమ్మ, అరుణ, సురేఖ ,ఆంజనేయులు, ఈరన్న, యతీష్ ,రసూల్ బాషా, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. ఇప్పటి ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రావు మాట్లాడుతూ దాదాపు 20 ఏళ్ల గురువుల పట్ల భక్తి భావంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయ మన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఎంతోవ్యయ ప్రయాసంతో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు రావడం కష్టతరమైన కూడా ఇష్టపూర్వకంగా రావడం పట్ల పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులచేఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లతో పాటు స్పోర్ట్స్ టీ షర్టులను మరియు పాఠశాలకు ఫర్నిచర్లను అందజేసి తమ వంతు పాఠశాలకు చేయూత అందించారు. అనంతరం గురువులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, కానిస్టేబుల్ నాగరాజు, బిడి మూర్తి, కార్యదర్శి మహేష్, సన్నప్ప, జనసేన అనిల్, ఆలుగుండే గౌడ్, నాగరాజు, ఎర్రగుంటప్ప, భరత్, నరసింహమూర్తి, సురేష్, ధనుంజయ తదితరులతో పాటు పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సొంత భవనాలు శిథిలావస్థలో...

# ఇరుకు అద్దెభవనాల్లో హాస్టళ్లు నిర్వహణ

▸▸ మొదటి పేజీ తరువాయి

నగరంలో ప్రస్తుత అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెండు సంక్షేమ బాలుర హాస్టళ్లల్లో...ఒకటి నగరంలోని హౌసింగ్ బోర్డు శివారు , మరొకటి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో నిర్వమిస్తున్నారు. ఈ అద్దె భవనాల్లో హాస్టళ్లను దాదాపు పదేళ్లుగా నిర్వహిస్తున్నా.. ఇరుకుగా గదులు కావడంతో..విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు..స్నానాల గదులు లేక ఇబ్బందుల మధ్య నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు అద్దె హాస్టళ్లకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ప్రతి నెల దాదాపు లక్షల రూపాయిలు బాడుగలు చెల్లిస్తోంది. హౌసింగ్ బోర్డు శివారులో నిర్వహిస్తున్న బాలుర కళాశాల హాస్టల్ నగరానికి శివారు కావడంతో..అక్కడి నుంచి విద్యార్థులు..ఎస్ఎస్‌బిఎన్, ఆర్ట్స్ కళాశాలలకు వెళ్లి రావాలంటే. ప్రతి రోజు దాదాపు ఐదు నుంచి ఆరు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి రావాలంటే ఆలసిపోతున్నారు. గతంలో విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఈ హాస్టల్‌ను మార్చాలని...జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌లో అధికారులకు వినతిపత్రాలు కూడా అందచేశారు. అయిన్పటికి ఇంత వరకు మార్చలేదు. పాలిటెక్నిక్ సమీపంలో బాలుర హాస్టల్ నిర్వహిస్తున్న భవనం కూడా..పాతది కావడంతో..ఇరుకుగదుల్లోనే కొనసాగిస్తున్నారు.ఇలా ఇబ్బందుల మధ్య సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు చదువును కొనసాగిస్తున్నారు.



ప్రస్తుతం హౌసింగ్ బోర్డులో అద్దెకు నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల హాస్టల్

**సొంత స్థలాల్లో... సాంఘిక సంక్షేమ నూతన హాస్టళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి**

: కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న జిల్లా విద్యార్థి సంఘాలు

నగరంలో.. ప్రస్తుతం అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెండు సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల హాస్టళ్లకు.ప్రతి నెల లక్ష రూపాయిలు చెల్లించినా. అవి..విద్యార్థులకు సౌకర్యంగా లేవు. ఇబ్బందుల మధ్యనే విద్యార్థులు వసతులు పొందుతూ..తమ చదువులను కొనసాగిస్తున్నారు. అనేక మార్లు జిల్లా విద్యార్థి సంఘాలు..అద్దె భవనాలను నిర్వహిస్తున్న హాస్టళ్లను మార్చాలని అధికారులను వినతిపత్రాలు అందచేసిన.. ఇంత వరకు మార్చలేదు.

ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల మరమ్మత్తులకు, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు విడుదల చేయడంతో పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇదే తరహాలో జిల్లా కేంద్రంలోని సొంత స్థలాల్లో నిరుపయోగంగా సాంఘిక సంక్షేమ హాస్టళ్ల స్థానంలో.. ఆధునాతన భవనాలు నిర్మించడానికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని జిల్లా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సువిశాల స్థలములో హాస్టల్ భవనాలు నిర్మించి.. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెండు హాస్టళ్లను అక్కడికి మార్చితే...దాదాపు 300 మంది నుంచి 400 మంది గ్రామీణ పేద విద్యార్థులకు ఆధునాతన వసతి కల్పించవచ్చు. కళాశాలలకు వెళ్లి రావడానికి ..విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. ప్రతి నెల లక్షల రూపాయిలు అద్దె భారం కూడా ప్రభుత్వానికి తగ్గుతుంది. కూటమి ప్రభుత్వం వెంటనే చొరవ చూపి గ్రామీణ పేద విద్యార్థుల చదువు, సంక్షేమం కోసం నూతన హాస్టళ్లు నిర్మించాలని.. జిల్లా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### ప్రశ్నిస్తే పార్టీ కార్యాలయంపై

# దాడులు చేస్తారా

**భారతదేశం పార్టీలపై ఆధారపడి ఉంది...**

**ఇలాంటి దాడులు ప్రజలు సహించరు**

**టిడిపి గుండాల దాడిలను ఎమ్మెల్యే బాలకృష్ణ ఖండించాలి**

**వైసిపి కార్యాలయంపై దాడులకు పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలి - మాజీ ఎంపీ తలారి రంగయ్య**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, ప్రశ్నిస్తే పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం మంచిది కాదని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడికి గురైన కార్యాలయాన్ని వెళ్లి మాజీ ఎంపీ సందర్శించారు. అనంతరం హిందూపూర్ వైసిపి ఇంచార్జ్ దీపిక, వేణు రెడ్డి, కార్యకర్తలకు నాయకులకు పార్టీతో పాటు నేను కూడా మీకు అండగా ఉంటానని తలారి రంగయ్య భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్యం అంటే పార్టీలపై ఆధారపడి ఉంటుందని, తల్లి లాంటి పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం, ప్రజాస్వామ్యంలో ప్రజలే ఇలాంటి దాడులను ఖండించి వ్యతిరేకిస్తారని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. పార్టీ కార్యాలయాల పై దాడులు చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని అన్నారు. హిందూపురం నియోజకవర్గంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, హరికృష్ణ లాంటి వ్యక్తులను ఇక్కడ ప్రజలు ఎన్నుకున్నారని. చరిత్రలో ఇలాంటి నీచమైన పనులకు వారు పాల్పడలేదని, ఇలాంటి వ్యక్తులని వారు ప్రోత్సహించలేదన్నారు. ఎన్నడూ లేని రీతిలో ఇలాంటి దాడులు చేయడం ఎమ్మెల్యే బాలకృష్ణ విజ్ఞతకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రజలు వదిలేస్తున్నామన్నారు. పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన టిడిపి గుండాలను ఎమ్మెల్యే బాలకృష్ణ, ప్రోత్సహించకుండా, ఖండించాలని, మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఉండే హిందూపురం నియోజకవర్గంలో ఇలాంటిదే దాడులు చేయడం ధారణమని, తలారి రంగయ్య మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడులకు పాల్పడిన వారిని వదిలిపెట్టకుండా పోలీసులు శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దాడులు చేసిన వారిని వదిలిపెడితే రాబోయే రోజుల్లో మరెన్నో దాడులకు, పాల్పడతారని అలాంటి వారిని పోలీసు వ్యవస్థ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు.



## గోటుకూరప్ప స్వామి ఆలయంలో 1016 కార్తీక దీపోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కార్తీక మాస చివరి వారమైన ఆదివారం కూడేరు మండల పరిధిలోని గోటుకూరు గ్రామంలోనీ శ్రీ కాట్నేకాలువ గోటుకూరప్ప స్వామి ఆలయంలో భక్తాదులు 1016 దిపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి పెద్ద కాపులు, అయ్యప్ప, శివమాల దారులు, గ్రామస్తులు.. గోటుకురప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలను.. పంచిపెట్టారు.

## టిడిపి నేత ఆరోగ్యం కుదుట పడాలని మొక్కు తీర్చిన కార్యకర్తలు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆయన స్వగ్రామమైన సిద్దారంపురం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం 501 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.గత 3 రోజులుగా బెంగుళూరు లో ఆస్టర్ హాస్పిటల్ లో ఐసీయూ లో అనారోగ్యంతో చికత్స పొందుతున్న రామలింగారెడ్డి కోసం మొక్కు తీర్చారు. ఈ కార్యక్రమం లో సిద్దారంపురం చెరువు సంఘం ప్రసిడెంట్ పెద్ద శివయ్య, జిల్లా పరిషత్ స్కూల్ కమిటీ చైర్మన్ లింగమయ్య, ఎంపీపీ స్కూల్ కమిటీ చైర్మన్ అంజి,తలరి నాగు, కాటమయ్య, చెన్నమయ్య, నారాయణస్వామి, శివ, చిన్న మద్దిలేటి, అది,వెంకటేష్, గోపి, కొండన్న, మహేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ

◆ బలిజలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా

◆మంత్రి సవిత



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** సోమందేపల్లిలో బలిజ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా సోమందేపల్లి మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మ్మ, హిందూపురం ఎంపీ బి.కె పార్థసా రథి, అహుడా చైర్మన్ టిసి వరుణ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బలిజ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పెనుకొండను రెండవ రాజధానిగా ఎంచుకొని రాజ్యమే లేనటువంటి శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఆవిష్కరణ చేయడం మాకు పూర్వజన్మ అదృష్టమని నాయకులు తెలిపారు. గతంలో బలిజ కులస్తులకు కమిటీ హాల్ నిర్మాణం కొరకు టిడిపి ప్రభుత్వం స్థలం కేటాయిస్తే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు పన్నాగాలు పన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 50 సెంట్లు స్థలాన్ని బలిజ కులస్తులకు చట్టబద్ధంగా చేసి ఇవ్వడం జరిగిందని ఎంపీ పార్థసారథి అన్నారు. ఎంపీ నిధుల కింద కోటి రూపాయలతో భవన నిర్మాణానికి తోడ్పడాలని మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథి ని కోరారు. బలిజ కులస్తులు భవన నిర్మాణానికి తనవంతు సహాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు బలిజ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసుకున్న బలిజ సంఘం నాయకులు పేర్కొన్నారు.

## కార్తిక మాస వనభోజన కార్యక్రమం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కార్తీక వన మహోత్సవాలలో భాగంగా ఈరోజు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండలం లోని తిమ్మమ్మ మర్రిమాను వద్ద కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సంద ర్భంగా అడవుల రక్షణ – వన్యప్రాణుల సంరక్షణ అనే అంశం పై డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు ఉపాన్యాసాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారి గుర్రప్ప మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి వారి పుట్టిన రోజున గుర్తుగా ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించా లనని, అలాగే కార్తీక మాసం విశిష్టత , ఉసిరి చెట్టు ప్రాము ఖ్యత గురించి వివరిం చారు. తదుపరి గెలుపొందిన విధ్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేయడమైనది. కార్యక్రమానంతరం అందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు హరిప్రసాద్, బాస్కర్, వెంకటేష్, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, నరశింహమూర్తి, రేణుక, రాజేశ్వరి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞాన వృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**మడకశిర,మేజర్ న్యూస్:** జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పట్టణంలోని సర్వోదయ జూనియర్ కళాశాల వద్ద బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను నిర్వహించామని జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సేవలో భాగంగా పేద ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ ఉచిత కంటి పరీక్షలకు 80 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. దీర్ఘకాలిక కంటి సమస్యతో బాధపడుతున్న 60 మందికి మెరుగైన చికిత్స కోసం బెంగళూరు లోని శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్తామన్నారు. చికిత్స అనంతరం తిరిగి వారికి సొంత గ్రామాలకు చేరుస్తామన్నారు. ప్రజా సేవలో భాగంగా ఇటువంటి సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ముందు ఇలాంటి సేవలను మరెన్నో ప్రజలకు అందిస్తామని జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ శివన్న,సోషల్ కోర్డినేటర్ గోపాల్, బాది పల్లప్ప, రాఘవేంద్ర, శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ అభిజ్ఞ, సంజయ్, తిమ్మేగౌడ, రాకేష్,శైలజ, హనుమంతరాయప్ప, తిమ్మే గౌడ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ప్రత్యేక పూజలు,**

**నిమ్మల శ్రీధర్ కు ఘన సన్మానం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని చిత్రవతి నది ఒడ్డున సోమేశ్వర ఆలయం వద్ద గల ధామర ఒడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం నందు మొదటి రోజు అన్నదానం కార్యక్రమం ను టిడిపి యువ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన సొంత నిధులతో అయ్యప్ప స్వామి మాల దారులకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన పురోహితులు తారనాథ శర్మ అన్నదాత నిమ్మల శ్రీధర్ తో పాటు మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరికి ఆలయ నిర్వాహకులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, కన్నారెడ్డి, మరెడ్డి పల్లి నరసింహాప్ప, మామిడికాయల హరిప్రసాద్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, డీలర్ రమేష్, డీలర్ ఎస్వీ నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి ముస్లిం సోదరుడు పూజా సామాగ్రి వితరణ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి ఆలయానికి ఆదివారం ముస్లిం సోదరుడు (మార్కెట్ యార్డ్ డైరెక్టర్)టైలర్ నిజాం వలి 41 రోజులకు సరిపడే పూజా సామాగ్రి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామికి అందించారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ..శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయానికి గత 14 ఏళ్ళుగా టైలర్ నిజాం వలి 41 రోజులకు సరిపడే పూజా సామాగ్రి అందించడం ఆనవాయితీగా వస్తోందని, అలాగే స్వామివారి మాలధారణ భక్తులకు భిక్ష ఏర్పాట్లు చేస్తున్నారని,వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ముస్లిం సోదరుడు(మార్కెట్ యార్డ్ డైరెక్టర్) టైలర్ నిజాం వలి సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొని సహాయ సహకారాలు అందించాలని వారు ఈ సం దర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు బ్యాంక్ శీను,ఎబివిపి వాసు, జశ్వంత్,రమేష్,మధు శివ గురుస్వామి, సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు,జేసిబి సుధాకర్, శివాలయం నిర్మాణ దాత రఫీ, మహమ్మదాబాద్ రాము,ప్రసాద్,మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి సన్నిధానం లో ఆదివారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారని పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. తొలిరోజు ముస్లిం సోదరుడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి కుటుంబ సభ్యులతో కలిసి 228 మంది మాలధారణ భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. నవంబర్ 16వతేది నుండి జనవరి 16 వరకు శాశ్వత దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని,అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వామి, పరమశివుని మాలధారణ భక్తులు విరివిగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ హౌస్ అరెస్ట్

**రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన మాజీ మంత్రి, వైసీపీ శ్రేణులు**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** హిందూపురం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం పై దాడిని నిరసిస్తూ హిందూపురం వెళ్లడానికి బయలుదేరుతున్న మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆపై రోడ్డుపైకి చేరుకున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పోలీసులతో వాగ్వాదం చేయడంతో పాటు పోలీసులు తీరు నిరసిస్తూ పెనుగొండ ౧ మడకశిర రోడ్డుపై రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయం నడుస్తోందని విమర్శించారు. గత 18 నెలలుగా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగు తోంది అంటూ ఆరోపించారు. హిందూపురం పార్టీ ఆఫీస్ పై దాడి కి పాల్పడడం సిగ్గుచేటు విమర్శించారు. ప్రభుత్వం కక్ష సాధింపులు ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం నాడు విద్యార్థులతో పని చేయించిన గురుకులం ఉపాధ్యాయులు



**లేపాక్షి మేజర్ న్యూస్:** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు పనులు చేయిస్తున్న సంఘటన లేపాక్షి మండలంలో చోటుచేసుకుంది మండల పరిధిలోగల నాయన పల్లి గ్రామం వద్ద వున్న బిఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో వెలుగులోకి వచ్చింది అది కూడా బాలల దినోత్సవం నాడు విద్యార్థులతో పనులు చేయించడం ఎంతవరకు సమజసమని కూడా రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు చర్చించుకుంటున్నారు ముఖ్యంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు ఇలా పనులు చేయిస్తూ వున్నారు , గతంలో కూడా ఇదే పాఠశాలలో విద్యార్థులతో చపాతీలు చేయిస్తూన్న వీడియో కూడా ఒకటి వైరల్ గా మారింది ఈ విషయమై అక్కడున్న అధికారుల పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే , మరోసారి అది మరొక ముందే ఇలా బాలల దినోత్సవం నాడు విద్యార్థులతో బ్యానర్లు కట్టిస్తూ అటుగా వెళుతున్న ఒక వాహనదారుడు వాహనాన్న నిలబెట్టి విద్యార్థులతో ఎందుకు పని చేయిస్తున్నారని అడగగా అందుకు సమాధానం ఇవ్వకుండా పాఠశాలకు సంబంధించిన ఒక అధికారి అడిగిన వారిని వీడియో తీస్తూ బెదిరించిన సంఘటన చోటు చేసుకుంది ఈ విషయమై కూడా లేపాక్షి పోలీస్ స్టేషన్లో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది వీడియో తీసిన వారిపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం బాలల దినోత్సవం నాడు విద్యార్థులతో పని చేయించడమే కాకుండా అడిగినందుకు ప్రజలపై కూడా ఫిర్యాదు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఉపాధ్యాయులే తప్పు చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## తిమ్మమ్మ మర్రిమానును సందర్శించిన న్యాయమూర్తులు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమానును ఆదివారం విజయవాడ వైజాగ్ చిత్తూర్ హిందూపురం న్యాయమూర్తులు మర్రిమానును సందర్శించారు. వీరికి మనోహర్ పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. తిమ్మమ్మ జీవిత చరిత్ర తో పాటు మరణంతో ఆమె కూడా సజీవ దహనం చేసుకున్నదని తెలి పారు. వారి కుటుంబ సభ్యులు నాలుగు కొమ్మలు నాటారని ఈశాన్య మూల నాటిన కొమ్మే నేడు 7 ఎకరాల 60 సెంట్లు విస్తీర్ణంలో విస్తరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంధ్య, బాబు, చిన్న బాబు, సీనియర్ సివిల్ జడ్జి పద్మ, డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చేనేత కార్మికుడు మృతి

**- కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన సందా రాఘవ**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణం తార గ్రామనికి చెందిన చేనేత కార్మికుడు బద్దెల సుబ్బయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. పేదరికానికి చెందిన కుటుంబం అంత్యక్రియలకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నేనున్నానంటూ ప్రముఖ చేనేత, టిడిపి నాయకులు సందా రాఘవ తమ వంతు సహాయం అందజేశారు. సందా రాఘవ రూ.10000 ఆర్థిక సహాయం తన సన్నిహితుల ద్వారా అందించడంతో మృతుడు బద్దెల సుబ్బయ్య కుటుంబీకులు అంత్యక్రియలు పూర్తి చేశారు. సకాలంలో ఆదుకున్న సందా రాఘవ కు సుబ్బయ్య భార్య పిల్లలతో పాటు బంధువులు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కన్వీనర్ కాలువ సన్నన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

ఘనంగా సన్మానిస్తున్న టిడిపి నాయకులు చెన్నప్ప మిత్రులు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్** : ఆదివారం గుమ్మగట్ట మండల కలుగోడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఆయన స్వగృహంలో నందు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి శాలువా పులమాలతో సత్కరించిన టీడీపీ సీనియర్ నాయకులు పులకుంట చెన్నప్ప ఆనందం వ్యక్తం చేశారు, కార్యక్రమంలో కే,నాగరాజు,నాగరాజు శెట్టి,సింగిల్ వండో అధ్యక్షులు యన్ తిమ్మప్ప బిటిపి చైర్మన్ కాలువ రాజు, వెంకటం పల్లి తిమ్మారెడ్డి, శంకర్ రెడ్డి వి కుల్లాయప్ప, బెలోడు సంజీవ యన్ కే,దొడ్డి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంపై దాడి గర్హనీయం

వైసీపీ పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు గందోడి మారేష్



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : హిందూపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంపై టిడిపి కార్యకర్తలు దాడి చేయడం గర్హనీయమని వైసిపి పార్టీ ఉరవకొండ పట్టణ వాణిజ్య విభాగం అధ్యక్షులు గందోడి మారేష్ ఆరోపించారు. ఆదివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ కార్యాలయం మీద దాడి టీడీపీ రౌడీయిజానికి నిదర్శనమని మండిపడ్డారు. పట్ట పగలే టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీ కార్యాలయంలోకి చొరబడి ఫర్నీచర్, కుర్చీలు, అద్దాలు ధ్వంసం చేయడం, కార్యాలయంలోని వారిపై భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా తెలిపారు. పోలీసుల సమక్షంలో జరిగిన ఈ దాడి చూస్తుంటే ప్రజా స్వామ్య విలువలు పతనమైనట్టు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న హిందూపురంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు టీడీపీ గూండాలు తెరలేపారని ఇప్పటికే అక్రమ కేసులు, హత్యలు, అత్యాచారాలతో రాష్ట్రం అట్టుడుకుతోందని, టీడీపీ నేతలు ఇప్పటికైనా ఆటవిక చర్యలకు స్వస్తి పలకాలని లేనిపక్షంలో వైసీపీ కార్యకర్తలు ఇలాంటి వాటికి దీటుగా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## వాల్మీకి విగ్రహ దాతకు సన్మానం.



గుడిబండ, మేజర్ న్యూస్. : గుడిబండ మండల కేంద్రంలోని నాగేపల్లి రోడ్డులో ప్రతిష్టించిన వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల గత 13వ తేదీన గురువారం జరిగింది. ఈ విగ్రహాన్ని మోర్ బాగల్ గ్రామానికి చెంది గుడిబండలో ఉన్న సిద్దేశ్వర మెడికల్ యజమాని లోకేష్ వాల్మీకి విగ్రహాన్ని అందించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపనకు ఎంతోమంది వాల్మీకులు ఇతరులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరై వారి చేతులమీదుగా ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. అందుకుగాను గుడిబండ వాల్మీకి కులస్తులు ఆదివారం స్థానిక తుమ్మల మారమ్మ దేవస్థానం దగ్గర లోకేషను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కరుణాకర్,శీన, రామంజప్ప,బలరామప్ప, తిప్పేస్వామి, హనుమంతరాయప్ప, సుదీప్, నవీన్, శబరి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పురంలో శాంతియుతంగా రాజకీయాలు చేయాలి

**ఇలా నీచమైన రాజకీయాలు దౌర్జన్యాలు చేస్తే సహించేది లేదు**

**టిడిపి శ్రేణులపై వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక మండిపాటు**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ పేరుతో అరాచకాలు సృష్టిస్తున్నారని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక, పార్లమెంట్ అబ్జర్వర్ రమేష్ రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ ఫయాజ్ భాష, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి వైసిపి కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని తక్షణం అరెస్ట్ చేసి శిక్షించాలని పోలీసు శాఖను కోరారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం కానీ మీరు కక్షపూరితంగా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేయడం హేయనీయమని పేర్కొన్నారు. అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని అని అన్నారు. మీరు చేస్తున్న కక్షపూరిత రాజకీయాలు ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్తారన్నారు. శ్రీ భక్త కనకదాసు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, చిత్రపటాలను మరియు దేవుళ్ళని విగ్రహాలు కూడా సైతం వదలకుండా ధ్వంసం చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో వైసిపి పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి కార్యక్రమం



**శింగనమల, మేజర్ న్యూస్** : శింగనమల మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కనదాస విగ్రహ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజే నాగరాజు కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల కృష్ణయ్య, కురుబ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాళ్ల నాగేంద్ర,మండల అధ్యక్షులు మంకెన నాగేంద్ర, కురుబ సంఘం నాయకులు బ్యాళ్ల వీరనారాయణ, కోశాధికారి అవిలిగొండ చలపతి,చంద్రాయుడు , బ్యాళ్ల సుదర్శన్, పట్నం నాగేష్, బ్యాళ్ళ నాగులన్న .బండి పరశురాముడు, నీళ్లపాల ఎర్రినాగప్ప, పూలకుంట నారాయణస్వామి బండి కొండయ్య, చిన్న లింగన్న ఉద్దాల అనిల్. మిడతల రామకృష్ణ, రాగే సురేష్, కప్పల ఈరన్న, సత్యమూర్తి, ఆట్టే మల్లికార్జున, ముక్కర అది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనకదాస జయంతి కార్యక్రమాల వల్ల కురుబలలో ఐక్యత ఏర్పడి రాజకీయంగా ఆర్థికంగా మరింత బలపడే విధంగా అవకాశం ఉన్నదని ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా కులాల ప్రాతిపదకన ప్రాముఖ్యత ఇవ్వడంతో కురుబలకు కూడా కురుబలకు కూడా ఇప్పుడిప్పుడే ప్రజలలో ప్రాధాన్యత వస్తుందని తెలియజేశారు. ఈ ప్రభుత్వం గుడి కట్ల పూజారులకు గౌరవ వేతనం మంజూరు చేయడం మరియు. కనకదాస జయంతిని ప్రభుత్వాధికార లంఛానాలతో పెర్మనెంట్ జీవో రావడంతో కురుబ సంఘం తరపున కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. శింగనమల మండల కేంద్రంలో శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కురుబలకు టిటిడి పాలకమండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలి. తిరుమలలో కనక పీఠం ఏర్పాటు చేయాలి గొర్రెలకు గొర్రెల కాపరులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గొర్రెల కాపరులకు పచ్చిక బయలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. స్థానిక సంస్థలలో కురుబలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేశారు.



## వైసిపి కార్యాలయంపై టిడిపి నాయకుల దాడి

ఇరువర్గాల పై కేసు నమోదు చేసి పోలీసులు

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ని వైసీపీ కార్యాలయం పై శనివారం జరిగిన దాడి సంఘటనపై వైసిపి, టిడిపి నాయకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పై వైసిపి సమన్వయకర్త దీపికా భర్త వేణురెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ టిడిపి నాయకులు వైసిపి కార్యాలయం పై దాడి చేసిధ్వంసం చేశారు. ఈ సంఘటన పట్ల వైసిపి నాయకులు తీవ్రంగా ఖండిస్తూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత వేణు రెడ్డి పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సర్కిల్ లో టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఇరు పార్టీలు నిరసన వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు వైసిపి కార్యాలయం పై దాడి చేసిన 16మంది టిడిపి నాయకులపై , ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత వేణు రెడ్డి తో పాటు మరో ఏడు మంది పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## లేపాక్షి యువ మోర్చా అధ్యక్షుడు సుమంత్ రెడ్డి



**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి మండల యువ మోర్చా అధ్యక్షుడిగా లేపాక్షి గ్రామానికి చెందిన సుమంత్ రెడ్డిని నియమిస్తూ మండల అధ్యక్షుడు నరసింహమూర్తి ప్రకటనలో తెలిపారు చాలా సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తూ ఉన్నారని తెలిపారు కావున పార్టీ గుర్తించి అతడికి సమచిత స్థానం కల్పించారన్నారు.

## వారం రోజులుగా ఎస్సీ కాలనీలో పైప్ లైన్ లీకేజీ

మురుగు నీరే ... త్రాగునీరు

**మురుగు నీటినే తాగుతున్న దళిత కాలనీ వాసులు**

**కనిపించని నాయకులు అధికారులు**

**ఎలక్షన్స్ లో మీరే మా దేవుళ్ళు గెలిచాక ఎవరో మీరు అనుకున్నారా నాయకులు**





**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం ధనాపురం గ్రామంలో అంబేద్కర్ కాలనీ లో 140 కుటుంబలకి త్రాగునీరు సక్రమంగా అందకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అంబేద్కర్ కాలనీకి హైస్కూల్ కలిపి ఒకటే బోరు. ఈ గ్రామంలో అగ్రవర్ణ కుల వారికి అందుతున్న బోరుబావులు మాత్రం 7నుంచి 8. ఊరి నిండా నాయకులే ఈ గ్రామంలో ఉన్న నాయకులకు విపరీతమయినా క్యాస్ట్ ఫీలింగ్స్ ఉండటంతో పట్టించుకొనే ఒక్కరు అంటే ఒక్క నాయకులు కూడా లేరు. దళిత కాలనీ లో తాగు నీరు మురికి నిరుగా మరి ఆ నీటినితాగి అనారోగ్యంతో విలవిలాలాడుతున్నారు మరి కొన్ని కుటుంబలకి ఒక్క చుక్క నీరు రాకపోవటంతో వేరేచోటు నుంచి తీసుకొస్తున్నారు అధికారులు కూటమిప్రభుత్వం నాయకులు సమస్యలు పట్టించుకొనే వారే కరువైయ్యారు. ఎన్నికల్లో కూటమిప్రభుత్వం తరుపున పెనుకొండ ఎమ్మెల్యే గా సవితమ్మ, ఎంపీ గా పార్థసారథి వస్తే తాగు నీరు అందుతాయనుకున్నారు. వాళ్ళు బిజీగా ఉండడంతో దళిత కాలనీ వాసుల సమస్యలు అలాగే ఉండిపోయాయి. చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు కలుషిత తాగునీటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ప్రజల జీవితాలతో చెలగాటమాడకుండా అధికా రులు, పాలకులు స్వచ్ఛమైన తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# శ్రీ సత్యసాయి జయంతికి ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు

## భక్తుల కోసం "SAI 100 యాప్" కలెక్టర్ శ్యాం ప్రసాద్..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి బాబా జయంతికి ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 23 వరకు శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా పుట్టపర్తికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, వేడుకలను జయప్రదం చేయడానికి పాత్రికేయులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంలో ఇప్పటికే శత జయంతి వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తో పాటు శ్రీ సత్యసాయి ట్రస్ట్ మరియు పోలీస్ యంత్రాంగం ద్వారా సమన్వయ సహకారాలతో పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 19 న జరిగే మహిళా దినోత్సవం కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని, అదేవిధంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి తోపాటు కేంద్ర మంత్రి నితిన్ గట్కరి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు వచ్చే అవకాశం ఉందన్నారు. శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మంత్రుల బృందం ఏర్పాటు చేసిందని, వారి సూచనల మేరకు పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి బృందాలను ఏర్పాటు చేశామన్నారు. తాను క్షేత్రస్థాయిలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి పూర్తి చేయడం జరుగుతుందని, ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా ఆరోజు దాదాపు లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల సౌకర్యార్థం 200 పైగా బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రశాంతి రైల్వే స్టేషన్ నుంచి సత్యసాయి మందిరం వరకు వచ్చే భక్తులకు ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, పుట్టపర్తి చుట్టుపక్కల 10 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలలో తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, బస్ స్టాప్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంది నిత్యం సాయి నామస్మరణం తో కూడిన మైక్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిఐపి లకు ప్రత్యేక పార్కింగ్ స్థలంతో పాటు రూట్ మ్యాప్ ద్వారా ట్రాఫిక్ మళ్లింపులు, ప్రజలకు రూట్ మ్యాప్ ద్వారా పార్కింగ్ మార్గాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్ల ఆధ్వర్యంలో దాదాపు 300 మంది పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేసి నిత్యం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేడుకల సందర్భంగా సాయి ఆరామం నందు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఏవైనా ఇబ్బందులు ఉంటే సమాచారం %బూా×% 100 కు అందించాలన్నారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో ప్రస్తుతం రెండు హెలిప్యాడ్లను ఏర్పాటు చేశామని, మరో రెండు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశాంతి నిలయంలో జరిగే రోజువారి కార్యక్రమాలు, భక్తులకు భోజన కౌంటర్లు ఏర్పాటు మరియు వసతి వివరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర సేవలు, సమాచార కేంద్రాలు, ఫిర్యాదులు, కమాండ్ కంట్రోల్ సెంటర్, తాగునీటి పాయింట్లు తదితర అంశాల గురించి పూర్తి సమాచారాన్ని ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 180023 35598 ద్వారా సేవలందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అయ్యప్ప మాలదారులకు అన్నదానం

**60 రోజులకు 60 బియ్యం బస్తాలతో పాటు..**

**మొదటిరోజు అన్నప్రసాద వితరణకు ఏర్పాటు చేసిన సీఐ హేమంత్ కుమార్**



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం మాల వేసిన అయ్యప్ప స్వాములకు శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి ఏడాది నవంబర్ 16 నుంచి జనవరి 14 వరకు 60 రోజుల పాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12:45 నిమిషాల నుండి రెండు 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి సీఐ హేమంత్ కుమార్ 60 రోజులకు 60 బియ్యం బస్తాలతో పాటు మొదటిరోజు అన్నప్రసాద వితరణ కు ఏర్పాటు చేశారు. అలాగే ప్రతిరోజు దాదాపు 8 00 మంది అయ్యప్ప స్వాములు బిక్షకు ఏర్పాటు చేస్తున్నామని, దాదాపు రూ. 30 వేల రూపాయలకు పైగా ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది ఇంత పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం పూర్తిగా దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని మాల వేసిన అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడానికి దాతల సహకారం కోరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించడానికి దాతలు మరింత సహకారం అందించి శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు.

## మహిళ కండక్టరు శ్రీవాణి మృతికి సంతాపం



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి డిపో నందు మహిళ కండక్టరు గా పనిచేసి, గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుచున్న శ్రీవాణి (50) ఆదివారం అనంత పురము ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 2010 లో కదిరి డిపో నందు కండక్టరు గా పనిచేసి, అనారోగ్య కారణము లవలన డ్యూటిలకు దూరంగా వున్నారు. విధినిర్వహణ లో ప్రయాణికుల మన్నన, డ్యూటిలలో అధికా రుల ప్రశంసలు అందుకున్న శ్రీవాణి అకస్మిక మరణం విచారకరమని విశ్రాంత ఉద్యోగుల సంఘము నాయకులు హరిమోహన్, గోపాల కృష్ణ, బాష, సురేంద్ర రెడ్డి, నరశింగరావులు, ఎన్.ఎం.యు. అసోషి యేషన్ నాయకులు ఎన్.వి.రమణ, బైరిశెట్టిలు తమ ప్రగాడ సంతాపము తెలిపారు. ఈమె భర్త చక్రవర్తి కూడా ధర్మవరం డిపో నందు డ్రైవర్ గా పనిచేయు చున్నారు. ఈమెకు కొడుకు, కుమార్తె వున్నారు.



## ఆసక్తిగా క్రికెట్ పోటీలు

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు అన్ని వయసు విభాగాలలో ( సీనియర్స్ టు అండర్ 12 ) క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఉదయం జరిగిన మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కేఎంసిఏ సెక్రటరీ జట్టు 30 ఓవర్లలో 130 పరుగులకు అల్ అవుట్ అయ్యారు. సాదిక్ 30 నరసింహ 25 పరుగులు చేశారు. తరుణ్, షారుఖ్, యుక్తి చెరో మూడు వికెట్లు తీశారు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన కెఎంసీఏ ప్రెసిడెంట్ జట్టు 29 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నారు. తరుణ్ 48 షాదాన్ 30 పరుగులు చేశారు. తేజేశ్వని, తాకిబ్, సంతోష్ చెరో రెండు వికెట్లు తీశారు. మధ్యాహ్నం అండర్ 12 జట్ల మధ్య పోటీలు జరుగు తున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ఆజమ్, షకీల్, సిబ కుల్లా, గణేష్, శీనా, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర పై విద్యార్థులకు అవగాహన



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ములలో భాగంగా ఆదివారం చిలమత్తూరు శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ ఉద్యమ కారులను స్మరించు కోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ప్రభుత్వ కళాశాల హరిబాబు , విచ్చేసి గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకట రమణయ్య,ఎస్. ఆర్.రంగనాథన్, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, పాతూరి నాగభూషణం చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ టీచర్ శ్రీరాములు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం లో ఉద్యమకారుల పాత్రను, అలాగే భరత స్వాతంత్ర ఉద్య మంలో గ్రంథాలయ ఉద్యమం యొక్క పాత్రను ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. రిటైర్డ్. టీచర్ శ్రీరాములు, లెక్చరర్ హరి బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థిని గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకుని గ్రంథాలయంలో ఉన్న చిన్న పిల్లల పుస్తకాలు కథల పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుని జ్ఞానం పెంపొందిం చుకోవాల్సిందిగా, తెలుపుతూ ప్రతి విద్యార్థి చదవడం అలవాటు చేసుకోవడం వలన ఎంతో అభివృద్ధిలోకి రావడం జరుగుతుందన్నారు.

## పర్యావరణ పరిరక్షణ లో భాగంగా పనిచేస్తాం

**స్నేక్ క్యాచర్ కాజాపీర్**



**కదిరి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అడవి జంతు వులు, పాములు తదితర జీవులు ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు వాటిని రక్షించి తిరిగి అడవుల్లో విడిచేందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ తరపున స్నేక్ క్యాచర్ కాజా పీర్ సిద్ధంగా ఉంటాడని వారు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ప్రకృతి పరిరక్షణ, అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ వంటి కార్యక్రమాల్లో సంస్థ ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మనుషులు తప్ప మిగతా జీవరాశుల సహజ నివాసం చెట్లు, అడవులేనని, అడవు ల నాశనం కారణంగా జంతువులు జనావా సాల్లోకి రావాల్సివస్తోందని వారు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, కదిరి డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ గుర్రప్ప చేతుల మీదుగా ఐడెంటిటీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవరాశులు ప్రకృతి సంపద, వాటి రక్షణ మన సామూహిక బాధ్యత. అడవులు నిలకడగా ఉంటేనే జీవవైవిధ్యం, పర్యావరణ సమ తుల్యం నిలుస్తాయి. ప్రతి పౌరుడు ప్రకృతి సంరక్షణలో భాగస్వా మిగా ఉండాలి" అని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు ఎఫ్ఆర్ఓ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి ఇండియన్ కౌన్సిల్ మెంబర్ షేక్షావలి, మహేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ప్రాథమిక సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పుట్టపర్తి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ముమ్మినేని వెంకట రాముడు పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార వారోత్సవాలలో భాగంగా 72వ అఖిలభారతం సహకార వారోత్సవాలలో భాగంగా శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వారోత్సవాలను ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రైతు ప్రభుత్వం అందించే సబ్సిడీలను అందిపుచ్చుకోవాలని, ఎరువులు, విత్తనాలు, ఫర్టిలైజర్స్ మందులు సబ్సిడీ ధరలతో తీసుకోవాలని కోరారు. అంతేకాక ప్రాథమిక వ్యవసాయ సంఘంలో అందించే రుణాలను సకాలంలో సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రైతులకు సకాలంలో ఎరువులు అందజేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని త్వరలో ప్రాథమిక సహకార సంఘాల్లో ఏ రకమైన విలువైన అందుబాటులో ఉంచడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిస్టిక్ కోపరేటివ్ అధికారి జే ఆదినారాయణ అసిస్టెంట్ రిజిస్టర్ ఎస్ ప్రభాకర్ నాయక్ సీఈఓ రవిశంకర్ రెడ్డి పుట్టపర్తి ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై గుంత.. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని టవర్ క్లాక్ సమీపాన రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఏర్పడిన గుంత కారణంగా పలువురు వాహన దారులు ముందు వెళ్తున్న వాహనాలను ఢీకొంటున్నారు. ప్రమాదాలు జరగక ముని పై మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతను పూడ్చాలని పట్టణవాసుల కోరుతున్నారు.

### హిందూపురం పర్యటనలో బాలయ్య

## చంద్రబాబు మేధాశక్తితో

# రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారు





**హిందూపురం మేజర్ న్యూస్:-** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహకారంతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేధాశక్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం విస్తృతంగా పర్యటించి అభివృద్ధి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మలుగూరు గ్రామంలో26 లక్షలతో నిర్మించిన నూతన పశు వుల ఆసుపత్రి,హిందూపురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన ఆసుపత్రిని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా వాల్మీకి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జరిగిన కనకదాసు జయంతి ఉత్సవాల్లో మంత్రి సవితమ్మ, ఎంపీపార్థసారథి, ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని కనకదాసు విగ్రహానికి పూలమాల లేసి తమ భక్తిని చాటుకున్నారు. హిందూపురం మున్సిపల్ అభివృద్ధి కోసం మంజూరు చేసిన92 కోట్ల50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించి పైలాన్ ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి మంత్రి సవితమ్మ తో కలిసి ముద్దిరెడ్డిపల్లిలో ఏర్పాటుచేసిన చేనేత కార్మికులకు ముడి సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా చేనేతకు సంబంధించిన పరికరాలు,18లక్షల విలువగల చెక్కును చేనేత కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేనేత మగ్గం నేసి కార్మికులను అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ హిందూపురం నియోజక వర్గానికి నందమూరి కుటుంబానికి విడదీయరాని బంధం ఉందన్నారు. స్వర్గీయ ఎన్ టి రామారావు,స్వర్గీయ హరికృష్ణ నన్ను మూడుసార్లు ఎమ్మెల్యేగా, చేసిన నియోజకవర్గం ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కనీస మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మున్సిపల్ అభివృద్ధి కోసం92 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల విధులు విడుదల కావడం జరిగిందని అందులో చిరకాల వాంఛ రైల్వే రోడ్డు ఏర్పాటు చేస్తుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే హిందూపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. వ్యవసాయంతో పాటు చేనేత పరిశ్రమ కూడా ఎంతో ముఖ్యమైనదని దీన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులకు అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందన్నారు.











జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## సత్య సాయి బాబా చిత్రపటం ఊరేగింపు

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షిలో సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా లేపాక్షి లో బాబా చిత్రపటాన్ని ఊరేగించారు, సత్య సాయి బాబా మందిరం వద్ద నుండి నంది విగ్రహం వరకు ఈ ఊరేగింపు కొనసాగింది, ఊరేగింపులో భజన కార్యక్రమం కూడా చేపట్టారు మందిరంలో కూడా భజన కార్యక్రమం చేపట్టాట్టి ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బక్కాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైకుల ద్వారా దివ్య నామస్మరణ చాంటింగ్ ప్రారంభం

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మైకుల ద్వారా ఏర్పాటుచేసిన శ్రీ సత్యసాయి బాబావారి "దివ్య నామస్మరణ చాంటింగ్"ను ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించారు. ఈ దివ్య నామస్మరణం గణేశ్ సర్కిల్ నుండి చిత్రాపతి బ్రిడ్జ్ వరకు ప్రతిరోజూ చాంటింగ్ రూపంలో మైకుల ద్వారా భక్తులకు వినపడేలా ఏర్పాటు చేశారు. ఈ చాటింగ్ ద్వారా ఒక ఆధ్యాత్మిక భావన భక్తులలో ప్రేరోపిస్తోంది. నేటి నుండి ఈ నెల 24 వరకు మైకుల ద్వారా ఈ చాటింగ్ కార్యక్రమం కొనసాగుతుందని, శ్రీ సత్యసాయి దివ్య నామస్మరణ చాంటింగ్ తో పాటు సాయి కుల్వంత్ హాల్, ప్రశాంతి నిలయం నందు జరుగు కార్యక్రమాలు కూడా ఆడియో ద్వారా ప్రసారం చేయబడునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి నరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఓబుళాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం సమీపంలో వెలసిన మహాలక్ష్మి ఆశ్రమం నందు ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులకు అన్న సందర్భంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు..



## ముగిసిన ఎస్వి కళాశాల విద్యార్థుల జాతీయ ప్రత్యేక శిబిరం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ - 2 జాతీయ ప్రత్యేక శిబిరం బి. యాలేరు గ్రామ సర్పంచ్ ఎ .రేణుకమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఏడవ రోజు ముగిసింది. ఈ సందర్భంగా అక్షరాస్యత పై సర్వే నిర్వహించారు. ఈ ఏడు రోజులలో శ్రమదానం, వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన,బాల్య వివాహాలను అరికట్టడంపై అవగాహన మరెన్నో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలకు వాలంటీర్ల సహాయంతో మైక్అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎ.ఎర్రిస్వామి, పంచాయతీ కార్యదర్శి మురళిధర్ ,పాఠశాల ఎచ్. ఎమ్ . కె.రవి ప్రసాద్,ఎన్.ఎస్. ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు , టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు పాల్గొన్నారు.




ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

## వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తికి ఘన సన్మానం



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తిని ఆదివారం జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ రంగనాథ్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తికి శాలువా కప్పి పూలమాలవేసి సన్మానించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ జనరల్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరాల కప్పుకు అదేవిధంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, పబ్లిక్ సిటీ వింగ్ అధ్యక్షులు సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి కార్యాలయం పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



**మడకశిర, మేజర్ న్యూస్:** హిందూపురం పట్టణంలో ఉన్న వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం పై శనివారం తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తులు దాడి చేయడం దారుణమని ఈ దుశ్చర్యపై ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. ఇలాంటి దుశ్చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీస్ అధికారులు హిందూపురంలో శాంతిభద్రతలు కాపాడడాలన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణం లో జీవనం సాగించేందుకు పోలీసు అధికారులు గ ట్టి చర్యలు చేపట్టాలన్నారు. వైసీపీ కార్యాలయం పై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ కి చెందిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి వారిని కఠి కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ రంగనాథ్, వైయస్ఆర్సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు




**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని మహమ్మదాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు 72వ అఖిల భారత సహకార ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం పర్సన్ ఇంచార్జ్ నరేష్, సబ్ డివిజినల్ సహకార అధికారి బి. జనార్ధన, బి.షాహిద్ భాష, బ్యాంక్ మేనేజర్ సునీత సూపర్వైజర్ బ్రహ్మాచారి, సంఘం సిబ్బంది,సూర్యనారాయణ రెడ్డి , ఉత్తమ రెడ్డి,శ్రీనివాసులు, మాజీ ప్రెసిడెంట్ వెంకట శేషయ్య, డైరెక్టర్లు చంద్ర, నరసింహులు రైతులు పాల్గొన్నారు.అభివృద్ధిపై మరియు ఆత్మ నిర్భర్ భారత్ సాధకాలుగా సహకార సంఘాలు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. రైతులకు లోన్స్ గురించి మరియు ఈ పాక్స్ ద్వారా ఆన్లైన్ లో అన్ని రకాల సేవలు అందిస్తున్నామని తెలియజేశారు.

## రాష్ట్ర మాల మహానాడు మహాసభల్లో పాల్గొన్న నాయకులు

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాల మహానాడు మహాసభలను ఆదివారం మదనపల్లె పట్టణం లోని ఈఎస్ఐ కేసిఎం కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ హాజరయ్యారు. సదస్సులో వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలలపై దాడులు ఎక్కువయ్యాయని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఏ బి సి డి వర్గీకరణ పై కలిసికట్టుగా, సంఘటితంగా పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పల రామచంద్ర, అంజన్న బాబు, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు పి. రామచంద్ర, అనంతపురం జిల్లా అధ్యక్షులు రమణ, గాండ్లపెంట మండలం అధ్యక్షుడు సూరి, తో పాటు జిల్లాలోని పలు మండలాల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి

# నీకు లేదు

### కనీసం వార్డు మెంబర్ కూడా గెలవలేని మీరా విమర్శించేది

### విలేకరుల సమావేశంలో మండి పడ్డ వైకాపా నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పై జనసేన పార్టీకి సంబంధించిన ఓ అనామొక వ్యక్తి విమర్శించేది అంటూ ఆ పార్టీ నాయకుడిపై తీవ్రస్థాయిలో వైసిపి నాయకులు మండి పడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడు తూ అయ్యా.. అబ్దుల్ నీవు పుట్టపర్తి నియో జకవర్గం లో వార్డు మెంబర్ కూడా గెలవ లేని వ్యక్తివి, నీవా మా నాయకుడిని విమ ర్శించేదన్నారు. మరోసారి విమర్శలు చేస్తే గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చ రించారు. విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త పొరకల రమణ, ఎస్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రె టరీ కుల్లాయి నాయక్, రాష్ట్ర మైనార్టీ నాయ కులు ఎన్ హెచ్ భాష. ఎస్సీ సెల్ జిల్లా నాయ కులు ఆశాది గంగిశెట్టి, పలువురు నాయ కులు మండిపడ్డారు. అభివృద్ధి చెంది ఉంది అంటే అది ఒక్క వైయస్సార్ ప్రభుత్వం లోని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గా ఉన్నప్పుడే సాధ్యమైందని పేర్కొ న్నారు. కల్తీ మాటలు మాట్లాడడం జనసేన నాయకునికి తగద న్నారు. అభివృద్ధి కోసం నియోజక వర్గంలో ఎవరు ఏం చేశారు చర్చ కార్య క్రమంలో పాల్గొంటే తెలుస్తుందన్నారు. మా నాయకుడు విమర్శించే స్థాయి నీది కాదన్నారు. భవిష్య త్తులో మరొక్కసారి ఇలా విమర్శిస్తే భవిష్యత్తులో వైకాపా పార్టీ కార్యకర్తల నీకు తగిన శాస్తి చేయ డానికి సిద్ధంగా ఉన్నా రన్నారు. మీ నాయకుడు పవన్ కళ్యాణ్ నీకు ఇలా మాట్లాడాలని నేర్పించారని హితువు పలికారు. పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పై మేము సైతం విమర్శలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మా నాయ కుడు అలా మాట్లాడ వద్దని నాకు సంస్కా రం నేర్పించారని తెలిపారు. ఎవరో నీకు పూట గడవడానికి కొంత నగదు మొత్తా న్ని అందజేసిన తర్వాతనే నీవు మా నాయకుడి పై విమర్శ చేయడం జరిగిందని అది నీ సంస్కార విజ్ఞతకు వదిలి వేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపాల్ రెడ్డి,.ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు రాజేంద్ర నాయక్, గోపాల్ నాయుడు అనిల్ భాష, గంగరాజు, మైనార్టీ నాయకులు షంషీర్ సలీం భాష తదితరులున్నారు.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా

# రోగులకు పండ్లు పంపిణీ...

### ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు.

**మడకశిర, మేజర్ న్యూస్:** జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మడకశిర పట్టణంలోని ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు కాపు రామాంజనేయులు, యూనియన్ గౌరవ ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, గోవిందప్ప, కృష్ణారెడ్డి, హనుమంతు గౌడ్, ఇర్ఫాన్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరి, యూనియన్ నాయకులు మంజునాథ్,నగేష్, నాగరాజు, బీహెచ్, నాగరాజు, హరి ప్రసాద్ , వి, నాగరాజు, ఎస్.వి రామాంజనేయులు, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్,డాక్టర్ నేహ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ఆపాలని వైసిపి నిరసన

**అమడగూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం మెడికల్ కళాశాలలో పిపిపి విధానంలో నిర్మించడానికి వ్యతిరేకిస్తూ మండల వైసీపీ నాయకులు తప్పుపట్టారు. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యం లో నిరసన చేపట్టడం జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాలలు ఎంతో పవిత్రమైనవని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఎంబీబీఎస్ విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శేషరెడ్డి, జిల్లా నాయకులు, రమేష్ టౌన్ కన్వీనర్ సుధాకర్ రాజు, కమ్మల నాగరాజు, కో కన్వీనర్ బాలాజీ, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, చీకరేవులపల్లి సర్పంచ్ సురేందర్ రెడ్డి , రవి తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు కదిరి రూరల్ పరిధిలోని బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అండ్ మేనేజ్మెంట్ కోట అడ్మిషన్లు నిర్వహిస్తు న్నట్లు బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత శివశంకర్, డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈమెరకు ఆదివారం పత్రిక ప్రకటన విడు దల చేశారు. సోమవారం నుంచి కళాశాలలో దరఖా స్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్ 50 సీట్లు, బిఎస్సి కంప్యూటర్ సైన్స్ మేనేజ్మెంట్ సీట్లు 12,బిఎస్సి బాటని స్పాట్ అండ్ మేనేజ్మెంట్ సీట్లు 13,బిఎస్సి మ్యాథమెటిక్స్ 25 సీట్లు, బిఎస్సి జువా లజీ 25 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.ఈ అవకాశాన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. తమ కళా శాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యతో పాటు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## హిందూపురం వైసీపీ కార్యాలయ ఘటనపై

# వైసీపీ నేతల ఆగ్రహం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** హిందూపురం వైసీపీ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనపై స్పందించేందుకు హిందూ పురం వెళ్తున్న కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ ను లేపాక్షి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడం వైసీపీ నేతల తీవ్ర ఆవేదన, ఆగ్రహానికి దారి తీసింది. మండల కేంద్రంలోని కొక్కంటి క్రాస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతు న్న అరాచక విధానాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రత్యక్ష దాడిగా నిలుస్తున్నా యన్నారు.హిందూపురం వైసీపీ పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, నాయకు లను లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడటం వంటి చర్యలు రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ పతనానికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. నాయకులపై దాడులు జరిగినా వెనకడుగు లేదని, ప్రజల కోసం పోరాటాన్ని మరింత బలంగా కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల రైతు విభాగం అధ్యక్షుడు రమణరెడ్డి, మండల కమిటీ సభ్యుడు రాజారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కొండకమర్ల ముస్తఫా, మాజీ సర్పంచ్ భర్త పూల శంకర, ఎంపీటీసీ రమణ, జిల్లా ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.బి. నరసింహులు, అలాగే అమీర్, అయూబ్, చంద్ర నాయక్, లక్ష్మయ్య, శ్రీనివాసులు నాయక్, సుబ్రహ్మణ్యం, రమణ, గంగన్న, ముసలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండలం, మీర్జాపురం మాజీ సర్పంచ్ పోతిరెడ్డి కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, చంద్రిక ల వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు దుద్దుకుంటే శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. వేద మంత్రాల సాక్షిగా ఒక్కటైన నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి, వారిరువురూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన జీవితాన్ని ఆనందంగా గడపాలని అనిల్ కుమార్ రెడ్డి, చంద్రికలను అభినందించారు. ?ఈ వివాహ వేడుకలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఆశాది ఆదినారాయణ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాలలో ఎస్సీ సెల్ ఎగ్జి క్యూటివ్ నెంబర్లు గా కొంతమందిని నియమించడం జరిగిందని, అందులో భాగంగానే నల్లమాడ మండలం దొన్నికోట గ్రామానికి చెందిన ఆశాది ఆది నారాయణను ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి అయినట్లు ఆయన వివరించారు. అదే విధంగా తన నియా మకం కోసం కృషి చేసిన నాయకులు అందరికీ అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 23న కళ్యాణదుర్గంలో జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు

**- జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి సంబరాలను ఈనెల 23న,కళ్యాణదుర్గంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు.ఆదివారం సంగమేష్ నగర్ లోని జెవివి ఆఫీస్ లో జిల్లా అధ్యక్షులు కె.పి.చిత్తప్ప అధ్యక్షతన చెకుముకి సంబరాల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వీర రాజు మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల నుండి మండలానికి 2 జట్లు చొప్పున మొత్తం 44 జట్లు జిల్లా స్థాయిలో పాల్గొంటాయన్నారు.ప్రతి జట్టులో 8,9,10 వ తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఉంటారని,వీరంతా ఇప్పటికే పాఠశాల స్థాయి,మండల స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన వారిని అన్నారు.జిల్లాస్థాయిలో జరిగే పోటీల అనంతరం మొదటి స్థానంలో ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒక జట్టును,ప్రైవేట్ పాఠశాలల నుండి మరో జట్టును రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికైనట్లు ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సైన్సు,శాస్త్రీయ ఆలోచన పట్ల విద్యార్థులలో ఆసక్తిని కలిగించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని,జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంత ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముక్కరరామిరెడ్డి,ఎస్.గాంగేనాయక్ మ్యాజిక్ సబ్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులుఎస్.లక్ష్మీనారాయణ,బి.నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## హెుస గుడ్డం లో కనకదాసు జయంతి వేడుకలు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని హెుస గుడ్డం గ్రామంలో కనకదాసు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు... కనకదాసు ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.. ఈ కార్యక్రమంలో గులేప్పా, సీఎం బసవ, వన్నూరు స్వామి, అమ్రేష్, శివ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్‌తోనే బడుగులకు రాజ్యాధికారం



- ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ
- మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు చేస్తా మంత్రి సవిత
- ఆవిష్కరణ కార్యక్రమానికి అశేష జనవాహిని



**సోమందేపల్లి , మేజర్ న్యూస్ :** సోమందేపల్లిమండల కేంద్రంలో హిందూ పురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నంద మూరి తారక రామారావు విగ్రహాన్ని ప్రారంభించారు. అంతకుముందు సోమందేపల్లె లోని కొత్తపల్లి క్రాస్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు పెద్ద ఎత్తున నాయ కులు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్టీఆర్ తోనే బడుగు లకు రాజ్యాధికారం ఏర్పడిందని, ఎన్టీఆర్ పేరే ఒక ప్రపంచమని ఈ పేరే ఒక చరిత్ర అన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ చిరస్థాయిలో ఉంటారని తెలుగోడి ఆత్మగౌరవాన్ని నినా దంతో ఢిల్లీ గద్దను ఆనాటి ఢిల్లీ పెద్దలను గడగడలాడించారు. నియోజకవర్గంలో ప్రతి మండల, పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు నెలకొల్ప నున్నట్లు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా పేద, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కలుగలేదన్నారు. అటువంటి సమయం లో అన్న ఎన్టీ రామారావు తెలుగు దేశ పార్టీని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. సర్పంచులుగా, జెడ్పీటీసీలుగా, జెడ్పీ చైర్మన్లగా, ఎమ్మెల్యే లుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎన్టీఆర్ అవకాశమిచ్చారన్నారు. పూల వ్యాపారం చేసుకునే తన తండ్రి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. బడుగుల బాంధవుడైన అన్నఎన్టీఆర్ విగ్రహానికి తన జన్మధన్యమైందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు కూడా బడుగు, బలహీన వర్గాలకు చెందిన తనలాంటి వారెందరి కో రాజకీయ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బడుగుల సంక్షేమానికి ఎంతో కృషి చేసిన యుగ పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆయన విగ్రహాలను నియోజకవర్గ వ్యాప్తంగా మండల, పంచాయతీ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదేవిధంగా తండ్రికి తగ్గ తనయుడుగా బాలయ్య గారు సినిమా రాజకీయ రంగంలో సింహంలా గర్జిస్తున్నారని, సమాజ సేవలో బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. బసవతారకం ట్రస్ట్ చైర్మన్ గా క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు కు ఆపద్బాంధవుడు నిలిచారన్నారు. అటు సినిమా రంగంలో ఇటు సామాజిక రంగంలో బాలయ్య చేస్తున్న సేవలు గాను అవార్డు ఆయనకు దాసోహం అవుతున్నాయని అన్నారు. బాలయ్య చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించడం ద్వారా నా జన్మ ధన్యమైందని అని మంత్రి సవిత తెలి పారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు గారు,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి గారు , ధర్మవరం ఇంచార్జి పరిటాల శ్రీరామ్ , జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాలయ్య బాబు అభిమానులు పాల్గొన్నారు.





# తగిన జాగ్రత్తలతో ప్రీటెర్మ్ పిల్లలు సురక్షితం

**సరైన సమయంలో.. సరైన ఆస్పత్రిలో ప్రసవాలు జరగాలి**

**కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే**



**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 16:** నెలలు నిండక ముందే పుట్టే పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ఆ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వాళ్లు జీవితాంతం ఇబ్బంది పడాల్సి ఉంటుందనిఅన్నారు కిమ్స్ సవీర వైద్యులు. ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ డే (నెలల నిండక ముందు పుట్టిన శిశువులు)ని కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కు చెందిన సీనియర్ నవజాత శిశువులు, చిన్నపిల్లల వైద్యులు డా. ఏ. మహేష్, డా. మనోహర్ గాంధీ, డా. గిరిధర్, డా. మౌనిక, స్త్రీ వైద్య నిపుణులు డా. గీతారాణి, డా. ఉదయని, డా. శృతి, హాస్పిటల్ సీఈఓ డా. పిఎస్ ప్రసాద్, మెడికల్ సూపరిండెంట్ డా. అబిబ్ రాజా, సీఓఓ సిద్దారెడ్డి లు పాల్గొన్నారు. సరైన ఆస్పత్రిలో, అన్ని సదుపాయాలు ఉన్నచోట, జాగ్రత్తలు తీసుకోగలిగే వైద్యులు కూడా ఉన్నచోట ప్రసవం అయ్యేలా చూసుకుంటే పిల్లలకు ఇక ఎలాంటి ఢోకా ఉండబోదని అన్నారు. ఇంతమందిని ఇక్కడ ఒకేసారి చూడడం ఎంతో ఆనందంగా ఉందని, వీళ్లంతా నెలలు నిండకముందే పుట్టినా ఇప్పుడు ఎంతో ఆరోగ్యంగా కనిపిస్తున్నారని తెలిపారు. డా. మహేష్, డా. గీతారాణి మాట్లాడుతూలి "ప్రతి ఎనిమిది మంది పిల్లల్లో ఒకరు నెలలు నిండకముందే, అంటే 37 వారాల గర్భం పూర్తికాక ముందే పుడతారు. తల్లికి బాగా ఎక్కువగా రక్తపోటు, మధుమేహం ఉండి, అవి నియంత్రణలోకి రాకపోవడం, ముందుగానే నొప్పులు రావడం, ఉమ్మనీరు లీక్ అవ్వడం ఇలాంటి కారణాలతో ముందే పుడతారు. సరైన సమయంలో, సరైన ఆస్పత్రిలో ప్రసవం ప్లాన్ చేసుకుంటే 90% మంది పిల్లలు బాగానే ఉంటారు. సాధారణంగా తల్లులకు స్టెరాయిడ్స్ ఇస్తాము. అది ఇచ్చిన 24 గంటల తర్వాత ప్రసవం అయితే పిల్లలు బాగుంటారు. అలాగే, మెదడును సంరక్షించేందుకు మెగ్నీషియం సల్ఫేట్ ఇంజెక్షన్ కూడా ఇస్తాం. దీనివల్ల పిల్లల మెదడు బాగుంటుంది. ఎన్ఐసీయూ సదుపాయం ఉన్నచోట ప్రసవం జరిగేలా ప్లాన్ చేసుకోవాలి. సీపాప్ లాంటి నాన్ ఇన్వేజివ్ వెంటిలేషన్ సపోర్ట్ ఉండేలా చూసుకోవాలి. శ్వాసపరమైన సమస్యలు ఉన్న పిల్లలకు అవసరమైన మందులు వెంటనే ఇవ్వగలగాలి. ఇన్ఫెక్షన్ రాకుండా చూ సుకోవడం, వస్తే నియంత్రించడం, సరైన సమయానికి తల్లిపాలు ఇవ్వడం, కంగారూ మదర్ కేర్ లాంటి వాటి ద్వారా చాలామందికి సాధారణ జీవితం ఇవ్వగలం" అన్నారు. డా. పిఎస్ ప్రసాద్, డా. అబిబ్ రాజ్జా, సిద్దారెడ్డిలు మాట్లాడుతూ,లి "నెలలు నిండకముందే పుట్టే పిల్లల విషయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం, పుట్టిన వెంటనే అవసరాన్ని బట్టి తగిన వైద్యం అందించడం ద్వారా వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. కిమ్స్ సవీర ఆస్పత్రిలో ప్రత్యేకంగా పిల్లల సంరక్షణ కోసమే ఏర్పాటు చేశాం. ఇక్కడ తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం. ఎంతోమంది నిపుణులైన వైద్యులు ఉండడంతో నెలలు నిండకముందే పుట్టే పిల్లలకు సాధారణ జీవితం అందించగలుగుతున్నాం. ప్రీమెచ్యూరిటీ అనే కాన్సెప్ట్ మీద అవగాహన కోసమే ఈ కార్యక్రమం నిర్వహించాం. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెలల నిండక ముందు జన్మించిన శిశు వులు, వారి తల్లిదండ్రులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు.



**మడకశిర, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ వారి ఆదేశాలు మేరకు స్థానిక పట్టణంలో ఉన్న గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమకారులైన రంగనాథన్, పాతూరి నాగభూషణం, గాడి చర్ల హరి సర్వోత్తమరావు, ఎన్జి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాధాకృష్ణ, రమేష్ జగదీష్ మారుతి హాజరయ్యారు.. ఈ సందర్భంగా గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ సత్యంబాబు మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యమంలో వారు చేసిన సేవలను మరువలేనివన్నారు. అటువంటి మహనీయులను విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా తీసుకుని వారి అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో విశ్రాంత కండక్టర్.. టీడీపి కార్యకర్త పాల క్రిష్టప్ప మృతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం లోని పెమన కుంటపల్లికి గ్రామానికి చెందిన విశ్రాంత కండక్టర్, టీడీపీ నాయకులు పాల కృష్ణప్ప(65) గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుసుకున్న పుట్టపర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మృతుడు కుటుంబానికి భరోసా ఇచ్చినట్లు తెలిపారు.మృతునికి భార్య అంజనమ్మ కుమారుడు ప్రసాద్ కలరు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్, మైలే రామచంద్ర, అరవింద్ బాబు, ఎన్. నరసింహులు, చెన్నారెడ్డి, యానిమేటర్ పిసి నరసింహులు, చెన్నారెడ్డి, డి.బాలిరెడ్డి, పెద్దిరెడ్డి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో తాగునీటి బోరు మోటారుకు.. మరమ్మత్తులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నంపల్లి పంచాయతీ పరిధిలోని రమణ కొట్టాలు - 2లో.. ప్రజల నీటి అవసరాల బోరు మోటర్.. స్టార్టర్ కాలిపోవడం జరిగింది. కాలనీ ప్రజలు సమస్యను డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు.. ద్వారా గ్రామ సర్పంచ్ శివశంకర్, దండోరా రమణ లు వెంటనే స్పందించి... ఆదివారం.. కాలిపోయిన.. బోరు మోటర్ స్టార్టర్... మరమత్తు పనులు.. చేయించారు. తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో... కాలనీ ప్రజలు సర్పంచ్ శివశంకర్, దండోరా రమణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కన్నుల పండుగగా మరకతలింగ

## శివపార్వతి సమేత విగ్రహ ప్రతిష్ట

**అనంత వెంకటరామిరెడ్డి కి ఘన స్వాగతం, సన్మానించిన కాలనీవాసులు**



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 16:** రుద్రంపేట పంచాయతీ కాలనీ నందు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డికి మరకత లింగ శివపార్వతి సమేత విగ్రహ ప్రతిష్ట బొడ్రాయి ప్రతిష్టలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఆలయ కమిటీ వారు వెంకట్రామిరెడ్డి కి ఘన స్వాగతం పలికి సన్మాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి, రుద్రంపేట నాయకులు సుధీర్ రెడ్డి, వెంకట్రాముడు, అక్కమ్మ, ఆరిఫా, సిమ్మి, గ్రామ ప్రజలు, వేల సంఖ్యలో పాల్గొన్నారు మరియు ఆలయ కమిటీ వారు ప్రజల అందరికీ దాదాపు 2000 మందికి అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

# పీఎం మోదీ.. సీఎం చంద్రబాబు కాంబినేషన్ సూపర్ హిట్

### డబుల్ ఇంజన్ సర్కారుపై పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం

### సీఐఐ సదస్సు విజయంతంపై మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, నవంబర్ 16:** విశాఖలో సీఐఐ-30వ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు విజయవంతం కావడం పట్ల భాజపా జాతీయ కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు కురిపించారు. ప్రధాని మోదీ దిశా, నిర్దేశం, సహకారం, అండదండలు, సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షత, కార్యాచరణవల్ల ఏపీలో పెట్టుబడులు వెలువెత్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఓ పత్రికా ప్రకటన జారీచేశారు "గత వైకాపా పాలనలో గతి తప్పిన రాష్ట్ర అభివృద్ధిని గాడిలో పెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న కృషివల్ల ఏపీకి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభిస్తోంది. విశాఖలో మూడురోజులపాటు పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాల ద్వారా అంచనాలకు మించి, 12 రంగాల్లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం పీఎం, సీఎంల దార్శనికత, ఐక్యత, సమర్థతకు నిదర్శనం సీఎం చంద్రబాబు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకరంగా ఉంది. ఒప్పందాలు జరిగిన వెంటనే పారిశ్రామిక సంస్థలకు అనుకూల ఉత్తర్వులు ఇవ్వడం ఓ చరిత్ర ఇలాంటి ఉత్తమ విధానాలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

### 3 పర్యటనలతో.... రూ. 2.80 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేసిన పీఎం

ఏడాది వ్యవధిలోనే పీఎం మోదీ రాష్ట్రంలో 3సార్లు పర్యటించి, రూ.2.80 లక్షల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు, పరిశ్రమలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పీఎం మోదీ విశాఖ పర్యటన రూ.2.10 లక్షల కోట్లు, అమరావతి పర్యటనలో రూ.58వేల కోట్లు, కర్నూలు పర్యటనలో రూ. 13.50వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారంచుట్టారు. తన వరుస పర్యటనల ద్వారా రాష్ట్రంపై తనకు ఉన్న ప్రత్యేక శ్రద్ధ గురించి పీఎం మోదీ చాటిచెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టి కృషితో వ్యవహరిస్తున్నందున ఫలితాలు బ్రహ్మాండంగా కనిపిస్తున్నాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారిగా దేశంలోనే తొలిసారిగా విశాఖ సాగరతీరంలో కృత్రిమ మేధ హబ్ నిర్మించబోతుంది. అదే సాగరతీరంలో పారిశ్రామిక సంస్థలు తాజాగా ప్రకటించిన పెట్టుబడులతో విశాఖ మహానగర ఖ్యాతి మరింత విస్తరించబోతుంది. 2040 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు జరిగే కృషిలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరించబోతుంది. మరోపక్క సంక్షేమ పథకాల అమల్లోనూ కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది. సూపర్ సిక్స్ హామీలు 'సూపర్ హిటు అయ్యాయి' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో

# చేనేతల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగింది





**ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి సవితమ్మ**

**హిందూపురం మేజర్ న్యూస్:-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో చేనేతల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.ఆదివారం ముదిరెడ్డిపల్లి చౌడేశ్వరి కళ్యాణ మండపంలో సబ్సిడీతో కూడిన చేనేత యంత్రాలను,షెడ్లు, కంప్యూటర్ జాకార్డులు మొదటి విడత గా రూ.18 లక్షల మెగా చెక్కును ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ, బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నారు. వారు అందించిన ఫలాలను సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ , టిడిపి సీనియర్ నాయకులు బండారు బాలాజీ,బిజెపి సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి ,జోలి శాఖ అధికారులు,ఎస్ హెచ్ శ్రీనివాసులు, నాగేష్, చౌడప్ప, కల్లుమరి రామాంజి, పాత లింగ, అంగడి శ్రీనివాసులు, రామకృష్ణ, చేనేత కార్మికులు వీవర్స్ డిపార్ట్మెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మూడవ రోజు వ్యాసరచన వక్తృత్వ పోటీలు ...



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** వ్యాసరచన పోటీలలో జూనియర్ విభాగం లో 6, 7 తరగతులకు స్వచ్ఛ భారత్- స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర, సీనియర్ విభాగం లో 8,9,10,తరగతి విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత గురించి పోటీలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి రమ గారు పాల్గొనగా పి కమ్మన్న డిప్యూటీ లైబ్రరియన్ సహా గ్రంథాలయాధికారి డి గోవిందు పర్యవేక్షించారు. అదేవిధంగా వక్తృత్వ పోటీలయందు జూనియర్ విభాగం 6,7 తరగతి విద్యార్థులకు 'ఆపరేషన్ సింధూర్, గురించి, సీనియర్ విభాగం లో 8,9,10 తరగతి పిల్లలకు 'విద్యార్థులపై సోసియల్ మీడియా ప్రభావం' అనే అంశం పై పోటీలను నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి రమ గారు పాల్గొనగా పర్యవేక్షకులు గా డిప్యూటీ లైబ్రరియన్ కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి గోవిందు మరియు న్యాయ నిర్ణేతలు గా రిటైర్డ్ టీచర్ శ్రీరాములు,డాక్టర్ రామలింగమయ్య, మరియు జె హరి రిటైర్డ్ %ఙూా% ఎక్సయిస్ రిటైర్డ్ టీచర్ రియాజుద్దీన్ వ్యవహారించారు.వీరిలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికీ 20 వ తేది న జరిగే ముగింపు సమావేశం నందు ముఖ్య అతిథులచే బహుమతి ప్రధానం చేయబడును. ఈ కార్యక్రమం నందు అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి రమ గారు,డిప్యూటీ లైబ్రరియన్ పి కమ్మన్న,సహా గ్రంథాలయాధికారి డి గోవిందు,సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ,జి ఎమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సిఐ సతీష్ కుమార్ హత్య ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

### బాధ్యులు పై కఠిన చర్యలు తీసుకోవాలి.. వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలి..

### కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం.. కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** గుంతకల్లు పట్టణం లో రైల్వే సిఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కుమ్మర శాలివాహన సోదరుడు సతీష్ కుమార్ గారి హత్య ను కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం, కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమావేశం లో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ ఫెడరేషన్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, కె. ఓబుళపతి మాట్లాడుతూ సిఐ సతీష్ కుమార్ హత్య చాలా బాధాకరం. అతని హత్య మరణం మా కుమ్మర శాలివాహన కులానికి వారి కుటుంబానికి తీరనిలోటు అని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి అని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షుడు జె. కె. రామాంజనేయులు మాట్లాడుతూ.. ఈ హత్య కేసులోని ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కుమ్మర శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కె. లక్ష్మన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసులు, నాయకులు నాగేంద్ర, శంకరయ్య, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలను

## విద్యార్థులు అలవర్చుకోవాలి




**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఆదివారం ఏడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో “నిరక్షరాస్యత, నిరుద్యోగంపై సర్వే నిర్వహించారు. అనంతరం వాలెడిక్టరీ సెషన్ చేపట్టారు. ముఖ్య అతిథులుగా శ్రీనివాసులు , మై భారత్ ఇన్‌చార్జ్ , ధనుంజయ్ నాయుడు , ప్రొప్రైటర్, సాయి రంగనాథ్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ యన్ ఎస్ ఎస్ ముఖ్య ఉద్దేశం చదువుతో పాటు సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలను పెంచుకోడానికి మంచి వేదిక దాని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తుల నుంచి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అభిప్రాయాలు తీసుకున్నారు. వాలెడిక్టరీ సెషన్‌లో విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎంతో ఆనందంగా అనిపించిందనీ స్టేజ్ ఫియర్ తగ్గిందనీ కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడ్డాయనీ తెలిపారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఎంతో సంతోషంగా గడిపామని,గ్రామంలోని పెద్దలతో పరస్పర చర్య చాలా బాగా జరిగిందని ఫార్మసీ కళాశాల విద్యార్థులు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో బీ.ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి. సత్య సౌమ్య పాల్గొన్నారు.

## యాదవ సంఘం జిల్లా అధ్యక్షునిగా డాక రాజు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** శ్రీకృష్ణ యాదవ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షునిగా బిడుదూరు డాక రాజు యాదవ్ ఎన్నికయ్యారు. తిరుపతిలో డి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో శ్రీకృష్ణ యాదవ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తాడిపత్రి పట్టణానికి చెందిన డాకరాజు అనంతపురం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ యాదవ్ నియామక పత్రాన్ని అందించి అభినందించినట్లు డాక రాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధిక సామాజిక వర్గం గల యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా రాష్ట్ర దోపిడీ పార్టీల నీడలో నలిగిపోతున్న యాదవ హక్కులను, సంక్షేమాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం దాకా రాజు మాట్లాడుతూ రానున్న కాలంలో సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. యాదవుల్ని ఒకే తాటిపైకి తెచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### ఆసుపత్రిలో

# కార్మికులపై కక్ష

- ప్రభుత్వ నిబంధనలు అంటూ శానిటేషన్ వర్కర్లను తొలగించేందుకు కాంట్రాక్టర్ చర్యలు
- ఆందోళనకు దిగిన శానిటరీ వర్కర్లు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- భారీ ఎత్తున అవినీతికి పాల్పడేందుకే అంటూ ఆరోపణలు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, నవంబర్ 16:** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ కాంట్రాక్టర్ వ్యవహారం తీవ్ర అభ్యంతరకరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాజీ శానిటేషన్ పేరుతో నూతనంగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ పనులను చేస్తున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులలో ఎక్కడ కూడా కొత్త నిబంధనలను ప్రభుత్వం అందించిందని ఇటు శానిటేషన్ వర్కర్లను, అటు శానిటేషన్ సూపర్వైజర్ లను తొలగించలేదు. కానీ కేవలం అనంతపురం జిల్లా కేంద్రంలోని నూతనంగా ప్రభుత్వం నిబంధనలను అందించిందని 50 సంవత్సరాలు దాటిన వారు శానిటేషన్ వర్కర్లుగా అనర్హులని, అదేవిధంగా డిగ్రీ అర్హత కలిగిన వారు మాత్రమే శానిటేషన్ సూపర్వైజర్లుగా ఉండేందుకు అర్హులని ప్రకటించారు. ఇందులో ప్రధానంగా ఈ నిబంధన గత ఐదేళ్ల క్రితమే ఉన్నప్పటికీ వాటిని కార్మికుల ఇబ్బందుల దృష్ట్యా పట్టించుకోలేదు. కానీ ప్రస్తుతం ఉన్న నూతన కాంట్రాక్టర్ల ఈ నిబంధనను చూపి ఇక్కడ ఉన్నవారిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైనా సదరు కార్మికులు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద నిరసనకు దిగారు. దీనికి తోడు ఈనెల 21వ తేదీ నుంచి పూర్తిగా తమ విధులను బహిష్కరిస్తున్నట్లు సమ్మె నోటీసులు కూడా అందించారు. దీంతో ప్రస్తుతం ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేవలం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఈ నిబంధన ఎందుకు పెట్టారు అనేది చర్చనీయాంశమవుతుంది. దీనిపై సదరు కాంట్రాక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి సబంధించిన అత్యంత సన్నిహితుడని దీనితో ఈ వ్యవహారంలో పెద్దపెద్ద వారి చేతులు ఉండడంతో అందరూ భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ వ్యవహారంలో కేవలం కార్మికులను టార్గెట్ గా చేసుకొని వ్యవహరించడంపై తీవ్ర దుమారం రేగుతుంది. సాధారణంగా రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లా గా ఉన్న అనంతపురం జిల్లాలో ఇలాంటి వ్యవహారానికి తెరలేపిన సదరు కాంట్రాక్టర్ వ్యవహార శైలి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఇందులో ఇక్కడ పనిచేసిన కార్మికులు గతంలో కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అత్యంత పకడ్బందీగా జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో విధులను నిర్వహించారు. అయితే ప్రస్తుతం అందించిన నిబంధనల తో తాము పూర్తిగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారాలను కనీసం పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఇతర వ్యవహారాలలో జోక్యం చేసుకొని కార్మికులను సూపర్వైజర్ లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆసుపత్రిలో జరుగుతున్న శానిటేషన్ పై కనీస బాధ్యతగా కూడా వ్యవహరించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ఈ వ్యవహారంలో శానిటేషన్ కాంట్రాక్టర్ నూతన కార్మికులను సూపర్వైజర్ లను నియమించుకునేందుకు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. వీరిలో ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వారికి వాటా కూడా అందుతుండడంతో వారు నోరు మెదపకుండా ఉన్నారని విమర్శలు ఉన్నాయి.






### విలేకరుల సేవలు కొనియాడిన

## తెదేపా నాయకులు



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కన్వినర్ కుచి రాము విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగ ఆయన మీడియా పాత్ర, దాని ప్రాముఖ్యతపై విస్తృతంగా మాట్లాడారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాలను స్పందించేలా శక్తి మీడియాదేనని ఆయన పేర్కొన్నారు. “జర్నలిజం ఒక ఉద్యోగం కాదు, అది ఒక మహోన్నతమైన సేవ. ప్రజల కోసం, వారి హక్కుల కోసం, వారి వాణిని ప్రపంచానికి వినిపించేందుకు శ్రమించే విలేకరులందరికీ మా నమస్సులు. అసలు ప్రజాస్వామ్యం బలవంతం కావాలంటే మీడియా బలంగా ఉండాలి. పారదర్శక పాలనకు, ప్రకటనల వెనుక ఉన్న నిజాలను బయల్పరచడానికి విలేకరుల కృషి అమూల్యం” అని అన్నారు. సాంకేతిక పరంగా ఎంత అభివృద్ధి చెందినా, గ్రామీణ ప్రాంతాల్లో నిజమైన సమాచారాన్ని అందించడంలో విలేకరులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. కష్టకాలంలో ప్రకృతి విపత్తులు, సామాజిక సంఘర్షణలు, అత్యవసర పరిస్థితులుఏ దశలోనైనా ప్రజలకు సహాయం చేయడానికి విలేకరులు ముందుంటారని గుర్తుచేశారు. ప్రపంచం నిండా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో పడుతున్న ఈ కాలంలో జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కూడా కోరారు. ముంటి మడుగు హర్షవర్ధన్ మాట్లాడుతూ “నేరుగా ప్రజల మధ్య తిరుగుతూ నిజాలను సేకరించే విలేకరులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి ఎండలోనూ, వర్షంలోనూ, రాత్రింబవళ్లూ వార్తల కోసం పరిగెత్తే వారి కష్టం అపారము. సమాజంలో ఉన్న అన్యాయాలను వెలికితీసి బాధితులకు న్యాయం జరిగేలా చేసే ప్రతి జర్నలిస్టు గౌరవానికి అర్హుడు.”అని అన్నారు

## విద్యతోనే వాల్మీకులకు ఉన్నత భవిష్యత్తు

### - వాల్మీకుల్లో అసమానతలను తొలగించాలి

### - అఖిలభారత వాల్మీకి గెజిటెడ్ ఆఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యా ద్వారానే వాల్మీకులు.. ఉన్నత భవిష్యత్తును.. తీర్చిదిద్దుకోవచ్చునని అఖిల భారత వాల్మీకి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని సోమలదొడ్డి సమీపంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అఖిలభారత వాల్మీకి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. తొలుత మాస పూజ నిర్వహించి .. సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్మీకి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి సుబ్రహ్మణ్యేశ్వర ముని వరప్రసాద్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా సోదర భావాన్ని పితృ వాక్య పరిపాలన్ని భావితరాలకు తెలియజేశారని ఆ దిశగా అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. జనరల్ సెక్రెటరీ బాలమురళీకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వాల్మీకులలో అసమానత్వం ఉందని, కొన్ని ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలుగా ,మరి కొన్ని ప్రాంతాల్లో షెడ్యూల్డ్ జాతులుగా వేర్వేరుగా పరిగణించటం సమంజసం కాదని పాలకులు ఈ విషయాన్ని గమనించి ..అసమానత్వాల్ని తొలగించాలని కోరారు. కోశాధికారి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సంఘం ఏర్పాటు, వాల్మీకి సమాజ సేవాస్ఫూర్తికి, సభ్యత్వ నమోదు, సమన్వయం, సమగ్రత పరస్పర అవసరాలు నెరవేర్చుకోవటం భావోద్వేగాలకు లోను కాకుండా కలిసిమెలి సమస్యలు పరిష్కారం చేసుకొని సంతోషాలను పంచుకోవడం ఉమ్మడి విజయాల అవకాశాలు ప్రేరణగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కుటుంబ సభ్యులతో పాల్గొనటం చాలా స్ఫూర్తి ప్రదాయకమని కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్, ఈశ్వరయ్య ఉషారాణి తెలియజేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులుఈశ్వరయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, మురళీమోహన్, డా. వరలక్ష్మి,సౌజన్య సభ్యులు పాల్గొన్నారు.